# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

వరంగల్ | సోమవారం-20-అక్టోబర్-2025 | సంపుటి:3 | సంచిక:143 | పేజీలు:8 | వెల: రూ.5 | www.telanganamuchatlu.in





**తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక పాఠకులకు దీపావళి శుభాకాంక్షలు..**

దీపావళి సందర్భంగా
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికకు సెలవు..

కాబట్టి మనం తిరిగి బుధవారం కలుద్దాం..



# ప్రభుత్వంలో యాదవులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తాం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్19 (తెలంగాణ ముచ్చట్లు):**

హైదరాబాద్‌లో శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన సదర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో యాదవులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి ప్రభుత్వంలో తగిన ప్రాతినిధ్యం, సముచిత స్థానం కల్పిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందిరా పార్క్-ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో యాదవ సోదరులు భారీ ఎత్తున నిర్వహించిన సదర్ ఉత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. "నమ్మిన వారికోసం ఎంత కష్టమొచ్చినా, నష్టమొచ్చినా అండగా నిలిచే ధైర్యం యాదవుల లక్షణం. వారి కృషి, విశ్వాసంతోనే హైదరాబాద్ ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా ఎదిగింది" అని ప్రశంసించారు.

మిగతా 2లో..

# మావోయిస్టులతో సంబంధాలు తెంచుకోండి: బండి సంజయ్ హెచ్చరిక

**హైదరాబాద్,అక్టోబర్19 (తెలంగాణ ముచ్చట్లు):**

ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మార్గదర్శకత్వంలో కేంద్ర సంస్థలు మావోయిస్టు నిర్మూలనకే పరిమితం కావడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. అవినీతి, నేరం, ఉగ్రవాద సంబంధాల నెట్‌వర్క్‌ను సైతం వెలికితీస్తున్నాయని చెప్పారు. మావోయిస్టులకు మద్దతిస్తున్న నేతలు సాయుధ వర్గాలతో సంబంధాలను తెంచుకోవాలని కోరారు. ఈ మేరకు 'ఎక్స్'లో బండి సంజయ్ సంచలన పోస్ట్ పెట్టారు. "రాజకీయ రంగస్థలంలో ప్రజాస్వామ్యం గురించి వల్లెవేస్తూ.. మావోయిస్టులకు మద్దతిస్తున్న నేతలారా.. ఇదే మా హెచ్చరిక. సాయుధ వర్గాలతో సంబంధాలను తెంచుకోండి. లేనిపక్షంలో మీ గుట్టు బయటపడుతుంది. దేశభద్రతకు ముప్పుగా పరిణమించే వాళ్లు ఎవరైనా సరే తప్పించుకోలేరు. కేంద్ర సంస్థలు కఠిన చర్యలు తీసుకోబోతున్నాయి. అంతర్గత భద్రత విషయంలో రాజీలేదు. తప్పువైపు నిలబడే వారెవరైనా సరే.. పడిపోక తప్పదు" అని ఆయన పేర్కొన్నారు.



# కానిస్టేబుల్‌ను చంపిన రియాజ్‌ను ప్రాణాలతో పట్టుకున్నాం

## నిజామాబాద్ సీపీ



కానిస్టేబుల్ ప్రమోద్‌ను చంపిన పాత నేరస్థుడు రియాజ్‌ను ప్రాణాలతో పట్టుకున్నామని నిజామాబాద్ సీపీ సాయి చైతన్య తెలిపారు. నిందితుడిపై ఎలాంటి కాల్పులు జరపలేదు, నిజామబాద్‌లో ఎలాంటి ఎన్‌కౌంటర్ జరగలేదని స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రాత్రి పాత నేరస్థుడు రియాజ్‌ను తీసుకొస్తున్న క్రమంలో సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌ను కత్తితో దాడి చేసి హతమార్చాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. దీంతో పోలీసులు రెండు రోజులుగా నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆరో ఠాణా పరిధిలోని సారంగాపూర్ శివారు ప్రాంతంలోని ఓ షెడ్డులో రియాజ్ తలదాచుకున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. అటుగా వెళ్లిన పోలీసులను చూసి రియాజ్ పారిపోయే ప్రయత్నం చేయగా.. ఆసిఫ్ అనే వ్యక్తి అతన్ని పట్టుకోవడానికి యత్నించాడు. దీంతో రియాజ్ కత్తితో ఆ వ్యక్తిపై దాడి చేశాడు. వెంటనే పోలీసులు రియాజ్‌ను చుట్టిముట్టి అదుపులోకి తీసుకున్నారు. గాయపడిన నిందితుడిని పోలీసులు ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# శాసనసభకు పోటీ వయస్సు 21కి తగ్గించాలి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్19 (తెలంగాణ ముచ్చట్లు):**

మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మరణ దినోత్సవం సందర్భంగా చార్మినార్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ గారికి సద్భావనా అవార్డును బహూకరించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాల శాసనసభలకు పోటీ చేసే వయసు 25 నుంచి 21 ఏళ్లకు తగ్గించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. "దేశ పరిపాలనా వ్యవస్థలో 21 ఏళ్ల వయసులో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా కీలక పాత్రలు పోషిస్తున్నవారిని చూస్తే, అసెంబ్లీకి పోటీ చేసే వయసును 21కి తగ్గించకుండా ఎందుకు ఉండాలి?" అని ప్రశ్నించారు. మరింత వివరంగా చెప్పారు, "ప్రభుత్వాలను నిర్ణయించే అధికారం యువతకు ఉండాలన్న సంకల్పంతో రాజీవ్ గాంధీ గారు ఓటు హక్కు వయసును 18కి తగ్గించారు. అదే తాత్పర్యాన్ని అనుసరించి, అసెంబ్లీకి పోటీ వయసు కూడా 25 నుంచి 21కి తగ్గించాల్సిన అవసరం ఉంది."

మిగతా 2లో..






# రైతుల భూ సమస్యల పరిష్కారం సర్వేయర్ల బాధ్యత: సీఎం రేవంత్

**హైదరాబాద్,అక్టోబర్19 (తెలంగాణ ముచ్చట్లు):**

రాష్ట్రంలోని రైతుల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే గురుతరమైన బాధ్యత లైసెన్స్ పొందిన సర్వేయర్లపై ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములుగా మారి రైతులకు అండగా ఉండాలని సర్వేయర్లను పిలుపునిచ్చారు.హైదరాబాద్ శిల్పకళా వేదికలో లైసెన్స్ సర్వేయర్లుగా శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు లైసెన్స్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని లైసెన్స్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "రైతులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. వారికి ఎల్లప్పుడూ అండగా నిలవడం మన అందరి బాధ్యత.

మిగతా 2లో..

# రేవంత్‌రెడ్డికి బంపర్ ఆఫర్ ఇస్తున్నా.. భూములు ఎక్కడున్నాయో చూపాలి: కేటీఆర్

**హైదరాబాద్,అక్టోబర్19 (తెలంగాణ ముచ్చట్లు):**

ఆక్రమణల పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతున్నారని భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఇప్పటివరకు ఒక్క పెద్ద వ్యక్తి ఇల్లు అయినా కూలగొట్టారా అని నిలదీశారు. మూసీకి అడ్డంగా కడుతున్నవారిని ఎవరూ పట్టించుకోవట్లేదని వ్యాఖ్యానించారు. ఆదివారం రాజేంద్ర నగర్, జూబ్లీహిల్స్ నేతలు పలువురు భారత రాష్ట్ర సమితిలో చేరారు.

మిగతా 2లో..



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# ప్రభుత్వంలో యాదవులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన సదర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో యాదవులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి ప్రభుత్వంలో తగిన ప్రాతినిధ్యం, సముచిత స్థానం కల్పిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందిరా పార్క్-ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో యాదవ సోదరులు భారీ ఎత్తున నిర్వహించిన సదర్ ఉత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. “నమ్మిన వారికోసం ఎంత కష్టమొచ్చినా, నష్టమొచ్చినా అండగా నిలిచే ధైర్యం యాదవుల లక్షణం. వారి కృషి, విశ్వాసంతోనే హైదరాబాద్ ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా ఎదిగింది” అని ప్రశంసించారు. యాదవ సోదరుల ఖదర్ హైదరాబాద్ సదర్ ఉత్సవానికి ప్రాణస్ఫూర్తి అని పేర్కొన్న ముఖ్యమంత్రి, “సదర్ ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరినప్పుడు వెంటనే ఆమోదించడమే కాకుండా నిధులు కేటాయించాం. యాదవుల సహకారంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం” అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. సదర్ సమ్మేళన్ ప్రతినిధులు, యాదవ సంఘాలు, పశుపోషకులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకకు విశేష ఆకర్షణగా నిలిచారు.






# శాసనసభకు పోటీ వయస్సు 21కి తగ్గించాలి

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం, దేశ సమగ్రత, సమైక్యతను కాపాడటంలో రాజీవ్ గాంధీ గారి త్యాగాలను గుర్తు చేసి, గత 35 ఏళ్లుగా సదరు సద్భావనా యాత్ర స్మరణ కార్యక్రమాన్ని క్రమంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సలహాదారులు షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాలరావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యల పరిష్కారం సర్వేయర్ల బాధ్యత: సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

రైతుకు అన్యాయం చేయడం అంటే మన కుటుంబ సభ్యులకే అన్యాయం చేసినట్టే. కృషి, నిజాయితీతో మీరు పని చేస్తే తెలంగాణకు మంచి పేరు వస్తుంది. ఆ బాధ్యతను మీ భుజస్కందాలపై ఉంచి గ్రామాలకు పంపిస్తున్నాం,” అని అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూములు సుమారు 1 కోటి 60 లక్షల ఎకరాలున్నాయని, 140 సంవత్సరాల చరిత్రలో అనేక చట్టాలు అమలులోకి వచ్చినప్పటికీ సరిహద్దుల సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఏ రైతు కూడా భూసరిహద్దు సమస్యలతో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో సర్వేయర్ల నియామకం చేపట్టామని తెలిపారు. “తెలంగాణ ప్రజలు తమ భూమిపై కన్నతల్లి పట్ల చూపే ప్రేమను చూపిస్తారు. ఆ భూములను రక్షించడం మీ బాధ్యత. తెలంగాణను దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తెలంగాణను ఎదిగించాలన్న తెలంగాణ రైజింగ్ 2047 విజన్లో మీరంతా భాగస్వాములు కావాలి” అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.



# రేవంత్‌రెడ్డికి బంపర్ ఆఫర్ ఇస్తున్నా.. భూములు ఎక్కడున్నాయో చూపాలి: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. “బడా నేతల ఇళ్లు కూల్చడానికి హైడ్రాకు దారి దొరకట్లేదు. పేదల వద్ద నివాస పత్రాలు ఉన్నా రాత్రికి రాత్రే కూలుస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు చెరువులో ఉంది. ఆ ఇంటి జోలికి మాత్రం వెళ్లరు. పట్నం మహేందర్‌రెడ్డి గెస్ట్‌హౌస్ చెరువులో ఉన్నా పట్టించుకోరు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ ఇళ్లు చెరువులోనే ఉన్నా టచ్ చేయరు. కేవీపీ రామచంద్రరావు ఇంటి జోలికి కూడా వెళ్లరు. పెద్దల ఇళ్ల చిరునామాలు హైడ్రాకు తెలియదు. పేదల ఇళ్లు కూలిస్తే అడిగేవారు లేరని భావిస్తున్నారు. పెద్దల వద్ద డబ్బులు గుంజి బెదిరింపులకు దిగుతున్నారు. స్థిరాస్తి వ్యాపారం కుప్పకూలడానికి ప్రభుత్వ విధానాలే కారణం. అధికారంలోకి రాగానే సీఎం మొదట దెబ్బకొట్టింది రాజేంద్రనగర్ నియోజకవర్గాన్నే. 2023 కేబినెట్ భేటీలో 400 కిలోమీటర్ల మెట్రో మంజూరు చేశాం. ఎయిర్‌పోర్టు మెట్రోకు టెండర్లు పూర్తి చేస్తే రేవంత్‌రెడ్డి వచ్చాక రద్దు చేశారు. నాకు భూములు ఉన్నాయనే అనుమానంతో ఇలా చేశారు. రాజేంద్రనగర్‌లో భూములున్నాయని సబితా ఇంద్రారెడ్డిపై ఆరోపణలు చేశారు. భూములు చూపితే రాసిస్తానని సబితా ఇంద్రారెడ్డి చెబుతున్నారు. రేవంత్‌రెడ్డికి బంపర్ ఆఫర్ ఇస్తున్నా.. భూములు ఎక్కడున్నాయో చూపాలి. కంపెనీలు, భవనాలు నావే అని చెబుతూ రెండేళ్లుగా జల్లెడ పడుతున్నారు. గత దీపావళికి మంత్రి బాంబులేటి.. బాంబులు పేలతాయన్నారు. మళ్లీ దీపావళి వచ్చింది. భారత రాష్ట్ర సమితి హయాంలో పారిశ్రామికవేత్తలకు గొడుగులు పట్టి తీసుకెళ్లాం. కాంగ్రెస్ పాలనలో పారిశ్రామివేత్తలకు తుపాకులు పెడుతున్నారు. ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా దందాలు చేస్తోంది.” అని కేటీఆర్ అన్నారు.

# ఇద్దరూ విప్లవ ద్రోహులే.. శిక్ష తప్పదు.. మావోయిస్టు కేంద్ర కమిటీ సంచలన లేఖ





(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

దేశంలో మావోయిస్టుల లొంగుబాట్లు జరుగుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. లొంగుబాట్లపై మావోయిస్టు కేంద్ర కమిటీతాజాగా లేఖ విడుదల చేసింది. ఈ లేఖలో పోలీసులు ఎదుట లొంగిపోయిన వారికి ప్రజలకే బుద్ధి చెబుతున్నారని హెచ్చరించడం సంచలనంగా మారింది. ఇటీవల మావోయిస్టులకీలక నేతలు మల్లోజుల వేణుగోపాల్, ఆశన్నలుపోలీసులు ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మావోయిస్టు కేంద్ర కమిటీ స్పందించింది. తాజాగా అభయ్ పేరుతో నాలుగు పేజీల లేఖ విడుదల చేసింది. ఈ లేఖలో లొంగుబాట్లపై మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన చేసింది. మల్లోజుల, ఆశన్నలు విప్లవ ద్రోహులుగా అభివర్ణించింది. విప్లవ ద్రోహులుగా మారి శత్రువులు ఎదుట లొంగిపోయిన ఇద్దరికి తగిన శిక్ష ప్రజలే విధిస్తారు. అంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది.

అలాగే, 2018లో ఒకసారి పార్టీ తాత్కాలిక వెనుకంజ వేసింది. అప్పటి నుంచి మల్లోజుల బలహీనతలు బయటపడ్డాయి. 2020 కేంద్ర కమిటీ సమావేశంలో మల్లోజుల తప్పుడు భావజాలాన్ని లేవనెత్తారు. ఆయుధాలను వదిలిపెట్టడంపై మల్లోజుల వితండవాదాన్ని తెరపైకి తెచ్చారు. ఇప్పుడు లొంగిపోతున్న వ్యవహారం.. పార్టీకి తాత్కాలిక నష్టం మాత్రమే. ప్రాణ భీతితో ఎవరైనా లొంగిపోతే లొంగిపోవచ్చు కానీ.. పార్టీకి నష్టం కలిగితే ప్రజలే బుద్ధి చెబుతారు. కేంద్ర కమిటీతో చర్చించకుండానే మల్లోజుల లొంగిపోయాడు అని రాసుకొచ్చింది. ఈ నేపథ్యంలో లేఖ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది.

# విజయంతో సెమీస్‌కు ఇంగ్లండ్



(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

మహిళల వన్డే వరల్డ్ కప్‌లో భారత జట్టు పరాజయాల పరంపర కొనసాగుతోంది. సెమీస్ రేసులో ముందంజ వేయాలంటే గెలిచితీరాల్సిన మ్యాచ్‌లో టీమిండియా పోరాడి ఓడింది. ఉత్కంఠ పోరులో స్మృతి మంధాన(88), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (70), దీప్తి శర్మ(650)లు అర్ధ శతకాలతో మెరిసినా జట్టును గట్టెక్కించలేకపోయారు. చివరి ఓవర్లలో అద్భుతంగా బౌలింగ్ చేసిన ఇంగ్లండ్ 4 పరుగుల తేడాతో గెలుపొందింది. వరుసగా నాలుగు విజయాలతో నాట్ సీవర్ బ్రంట్ సేన సెమీస్‌కు దూసుకెళ్లింది. సొంతగడ్డపై జరుగుతున్న ప్రపంచ కప్‌లో చెలరేగిపోవాల్సిన భారత జట్టు నిరాశపరుస్తోంది. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా చేతిలో చివరిదాకా పోరాడి ఓడిన టీమిండియా.. ఇంగ్లండ్‌పైనా గెలుపు దిశగా సాగింది. స్మృతి మంధాన(88), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(౭౦)లు సెంచరీ భాగస్వామ్యంతో విజయానికి దారులు వేయగా.. లోయర్ ఆర్డర్ వైఫల్యంతో మ్యాచ్ చేజారింది. డెత్ ఓవర్లలో గొప్పగా బౌలింగ్ చేసిన ఇంగ్లండ్ నాలుగో విజయంతో సెమీస్ బెర్తు ఖాయం చేసుకుంది. చివరి సెమీస్ స్థానం కోసం న్యూజిలాండ్, భారత్, పాకిస్థాన్ మధ్య పోటీ నెలకొంది. భారీ ఛేదనలో భారత జట్టుకు ఆదిలోనే షాక్ తగిలింది. రెండో ఓవర్లోనే లైఫ్ లభించినా ఓపెనర్ ప్రతీకా రావల్(6) సద్వినియోగం చేసుకోలేకపోయింది. పేసర్ లారెన్ బెల్ ఓవర్లో బౌండరీ బాదిన తను.. చివరి బంతికి షాట్‌కు యత్నించగా వికెట్ కీపర్ అమీ జోన్స్ చక్కని క్యాంచ్ అందుకుంది. దాంతో.. 13 పరుగుల వద్ద టీమిండియా మొదటి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత వచ్చిన హర్లీన్ డియోల్ (24) లారెన్ బెల్ వేసిన 7వ ఓవర్లో రెండు బౌండరీలు బాది ఊపు తెచ్చింది. అనంతరం ఇంగ్లండ్ కెప్టెన్ నాట్ సీవర్ బ్రంట్ బౌలింగ్‌లోనూ బౌండరీ బాదింది. పవర్ ప్లే చివరి ఓవర్లో రెండో ఫోర్లతో జోరు చూపించిన తను.. చివరి బంతికి ఎల్బీగా ఔటయ్యింది. క్రీజులోకి వచ్చిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (70), స్మృతి మంధాన(68 నాటౌట్)తో కలిసి సాధికారిక ఇన్నింగ్స్ ఆడింది.

ఇంగ్లండ్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్లు ఎకిల్‌స్టోన్, చార్లీ డీన్‌లను దీటుగా ఎదుర్కొన్న ఈ ద్వయం అర్ధ శతకాలతో జట్టు స్కోర్ 150 దాటించింది. హాఫ్ సెంచరీ తర్వాత జోరు పెంచిన కౌర్.. బ్రంట్ ఓవర్లో వెనుదిరగడంతో 167 వద్ద మూడో వికెట్ పడింది. క్రాంప్స్‌తో ఇబ్బంది పడిన మంధాన దీప్తి శర్మ(50)తో మరో విలువైన రన్స్ జోడించింది. కానీ, రన్‌రేటు పెరిగిపోతుండగా.. భారీ షాట్లు ఆడే క్రమంలో బ్రంట్ ఓవర్లో మంధాన, రీచా ఘోష్ వికెట్ ఇచ్చేశారు. దీప్తి కూడా పేలవ షాట్‌తో వికెట్ ఇచ్చేయగా.. 12 బంతుల్లో 23 పరుగులు అవసరమయ్యాయి. 49వ ఓవర్లో 9, చివరి ఓవర్లోనూ.. 9 రన్స్ మాత్రమే రావడంతో టీమిండియా నాలుగు పరుగుల తేడాతో ఓడిపోయింది. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ భారీ స్కోర్ చేసింది. ఓపెనర్లు టమ్మీ బ్యూమంట్(22), అమీ జోన్స్(56) శుభారంభమివ్వడంతో మిడిలార్డర్ బ్యాటర్లు దంచేశారు. హీథర్ నైట్(109) సెంచరీతో చెలరేగగా ఇంగ్లండ్ అలవోకగా 300 కొడుతుందనిపించింది. కానీ, డెత్ ఓవర్లలో పుంజుకున్న దీప్తి శర్మ(451), శ్రీచరణి(268)..వరుసగా వికెట్లు తీశారు. వీరిద్దరి విజృంభణతో టెయిలెండర్లు చకచకా పెవిలియన్ చేరడంతో ఇంగ్లండ్ 8 వికెట్ల నష్టానికి 288 పరుగులు చేసింది.

TELANGANA MUCHATLU
తెలంగాణ ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# మహిళా శ్రామికుల రక్షణకు డిమాండ్ మేడ్చల్ జిల్లా సదస్సులో నిర్ణయం






**జిల్లా కన్వీనర్ కామ్రేడ్ ఎం. రేవతి కళ్యాణి**

**మేడ్చల్ మల్కాజిగిరి, అక్టోబర్ 19 (తెలంగాణ ముచ్చట్లు):** మహిళా శ్రామికుల హక్కుల పరిరక్షణ కోసం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శ్రామిక మహిళ సదస్సు ఘనంగా జరిగింది. సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ సదస్సుకు జిల్లా కన్వీనర్ కామ్రేడ్ ఎం. రేవతి కళ్యాణి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "పని ప్రదేశాలలో మహిళలకు రక్షణ కల్పించాలి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. మున్సిపల్, ఆశా, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం కార్మికులు వంటి స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేలుగా నిర్ణయించాలి," అని డిమాండ్ చేశారు.అలాగే, బీసీడబ్ల్యూ కార్మికులకు వెల్ఫేర్ బోర్డుల ద్వారా సౌకర్యాలు పెంచాలని, మహిళా కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ మరియు పెన్షన్ కల్పించాలని ఆమె కోరారు. "మహిళా కార్మికుల బకాయిలను తక్షణం చెల్లించి, ప్రతి నెల బిల్లులు సమయానికి ఇవ్వాలి. మున్సిపల్ కార్మికుల కు ఆదివారం, పండగ సెలవు లు కల్పించకపోతే పోరాటం తప్పదని ఆమె హెచ్చరించారు.జిల్లా సహాయ కన్వీనర్ బి. శోభరాణి మాట్లాడుతూ, "స్కీమ్ వర్కర్లకు 26 వేల కనీస వేతనం తప్పనిసరి చేయాలి. మహిళలపై వివక్షను అరికట్టి, భద్రతా వాతావరణం కల్పించాలి" అని అన్నారు. జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ, "కేంద్ర బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు రక్షణ కరువైంది. పార్లమెంట్లో మహిళలపై అసభ్యంగా ప్రవర్తించే సభ్యులను వెంటనే తొలగించాలని" డిమాండ్ చేశారు.ఈ సదస్సులో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ బి. శోభరాణి, అల్వాల్ ప్రాజెక్ట్ కార్యదర్శి శివరాణి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అనిత, మున్సిపల్, ఇండస్ట్రియల్, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం కార్మికులు పాల్గొన్నారు.



## శ్రీనివాస్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ బాధ్యతల స్వీకారం

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరు**

**ఏ ఎస్ రావు నగర్ ,అక్టోబర్ 19 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా సర్కిల్, ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీనివాస్ నగర్ హౌసింగ్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ,"కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర అత్యంత కీలకం. కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతాం" అని అన్నారు. డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, "ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నాం. కాలనీ అభివృద్ధికి సంక్షేమ సంఘం సహకారం ఎంతో అవసరం" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీగా అధ్యక్షుడిగా వీఎస్ఎన్ సత్య నారాయణ (నాగు), ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్ రెడ్డి, చె. రాజిరెడ్డి, జి. రమేష్, ప్రధాన కార్యదర్శిగా జి. సద్గుణ చారి, సంయుక్త కార్యదర్శులుగా కె. చంద్ర రెడ్డి, ఎం. శశిధర్ రావు, బి. నరసింహా రెడ్డి, కోశాధికారిగా చె. కృష్ణారెడ్డి బాధ్యతలు స్వీకరించారు.ఈకార్యక్రమంలో కాలనీ మాజీ అధ్యక్షుడు గూడూరు సుదర్శన్ రెడ్డి, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు దుడక దశరథ, తల్లాప్రగడ మహేష్, పంజాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.92 లక్షలతో డ్రైనేజ్ నిర్మాణం పరిశీలన





**కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్, అక్టోబర్ 19 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. భరత్ నగర్ బురుజు గల్లీలో రూ.92 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు మరియు డ్రైనేజ్ నిర్మాణ పనులను ఆయన ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్లోని ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. "ప్రతి గల్లీ, ప్రతి కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తూ ఉప్పల్ డివిజన్ను సమస్యలేని ఆదర్శ డివిజన్గా తీర్చిదిద్దుతాము" అని రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్‌కుమార్, సల్లా ప్రభాకర్ రెడ్డి, పాలడుగు లక్ష్మణ్, యేరా శ్రీనివాస్, సోమ బాలమణి, మోత్కూరి శ్రీహిత్ బాబీ, జిత్తు రెడ్డి, కొత్త వంశీ, మేకల రామ్ రెడ్డి, మేకల మధుసూదన్ రెడ్డి, పిన్నింటి భూపాల్ రెడ్డి, కొత్త మలేష్ గౌడ్, ధర్మ రెడ్డి, దశరత్ కురుమ, తమ్మాలి రాజు, తమ్మాలి కిషోర్, పుల్ల ప్రభాకర్, గొండి ప్రశాంత్ రెడ్డి, సుదుగు నవీన్ రెడ్డి, ముత్తంగరి రామ్, హరి యాదవ్, సోమ మలేష్, అడపా గౌతమ్, బజార్ నవీన్ గౌడ్, టైసిన్, బురుజు రవి, ఇంద్ర పాల్గొన్నారు.



## ప్రమాద బీమా క్లెయిమ్ అందజేత

**ఎల్కతుర్తి, అక్టోబర్ 19:(తెలంగాణ ముచ్చట్లు)** ఎల్కతుర్తి పురుషుల పొదుపు సమితి పరిధిలోని సభ్య సంఘమైన జై కిసాన్ పురుషుల పొదుపు సంఘం, దామెర 2 లో సభ్యునిగా కొనసాగుతూ ప్రమాదవశాత్తు మరణించిన సభ్యుడు పోలు రవి నామినికి ప్రమాద బీమా క్లెయిమ్ కింద రూ. 2,00,000 అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు శ్రీ బరిదుల రాజిరెడ్డి, సంఘ అధ్యక్షులు మద్దె అన్నయ్య, దామెర 1 పర్యవేక్షకులు కవ్వంపల్లి మురళి, సమితి గణకులు పోలు పున్నంచందర్, సంఘ గణకులు నరిగె రాజు మరియు సంఘ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## దీపాల కాంతిలో కొత్త ఆశలు – ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

**ఏఐపిసి నేషనల్ హెడ్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి**



**వనపర్తి,అక్టోబర్19(తెలంగాణ ముచ్చట్లు):** మన గతపు జ్ఞాపకాలను, అవశేష చింతనలను దాటి, దీపావళి అమావాస్య చీకటిని వదిలి, దీపాల వెలుగులో కొత్త ఆలోచనలతో ముందుకు సాగుదాం అని వనపర్తి నియోజకవర్గ ప్రజలకు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.కాంతుల పండుగ దీపావళి శోభ గ్రామాలు, పట్టణాలు, ఇళ్ల ముందు రంగోలీలు, దీపాల వరుసలతో ప్రతిబింబిస్తోంది. పెద్దలు, పిల్లలు కొత్త బట్టలు ధరించి, పటాకులు పేల్చుతూ ఉత్సాహంగా పండుగను జరుపుకోవాలని కోరారు. వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి ఆనందాన్ని ఆస్వాదించాలని, ఈ పండుగ అందరికీ సుఖశాంతులు, ఆరోగ్యం, సిరిసంపదలు నింపాలని ఆకాంక్షిస్తూ, డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీలందరూ ఐక్యతతో కలిసి మన హక్కులను మనం సాధించుకోవాలి

**టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ డిమాండ్**



**ఎల్కతుర్తి అక్టోబర్ 19(తెలంగాణ ముచ్చట్లు):** హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన రైతు రక్షణ సమితి హనుమకొండ కరీంనగర్ జిల్లా ల అధ్యక్షులు హింగే భాస్కర్ శనివారం ఓ ప్రకటన తెలియజేశారు బీసీ రిజర్వేషన్ బందు లో భాగంగా బీసీలకు 42% రిజర్వేషన్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని డిమాండ్ చేశారు వామపక్ష పార్టీలు మద్దతు తెలిపిన అప్పటికి రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో మా వంతు మద్దతు తెలుపుతున్నామని బీసీ లందరూ ఐక్యతతో కలిసి మన హక్కులను మనం సాధించుకోవాలని కోరారు బీసీల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేపట్టారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను చిన్న చూపు చూస్తే సహించేది లేదని వారు మండిపడ్డారు బిసి 42% రిజర్వేషన్ తలపెట్టిన బందుకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని అందుకుగాను ఎల్కతుర్తి మండలంలోని వాణిజ్య వ్యాపార సంస్థలు స్కూలు కాలేజీలు స్వచ్ఛందంగా రైతు సంఘం తరఫున బందుకు పిలుపునిస్తూ బంధు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని ఈ సందర్భంగా రైతు రక్షణ సమితి హన్మకొండ కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు హింగ్ భాస్కర్ తెలియజేశారు బీసీ రిజర్వేషన్ బీసీల ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి కృషి చేయాలని కోరారు.



# కుల అహంకార హత్యలు ఇంకెన్నాళ్లు


**తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**

- **నిండు గర్భిణి అని చూడకుండా నరికి చంపిన మామ.**

**భీమదేవరపల్లి తెలంగాణ ముచ్చట్లు:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొడుకు కులాంతర వివాహం చేసుకోవడం తప్పా భారతదేశ వ్యాప్తంగా కులాంతర హత్యలు, దాడులు ,దౌర్జన్యాలు మర్డర్లు, కుల బహిష్కరణలు భారతదేశంలో వివిధ రాష్ట్రాలలో ఏదో ఒక ప్రాంతంలో రోజు కొన్ని వందల సంఖ్యలో జరుగుతున్నాయి స్వాతంత్రం వచ్చి 78సంవత్సరాలు గడిచిన ఆనాటి నుండి నేటి వరకు కులాంతర, కులహంకార దాడులు మర్డర్లు జరుగుతూనే ఉన్నాయి. నిన్నటి రోజు తెలంగాణ లో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలం గొర్రె గ్రామంలో వివాహిత రాణి 23 సంవత్సరాలు రాణి ని శేఖర్ ప్రేమించి పెళ్లి చేసుకోవడం జరిగింది ,వారి తండ్రి కుటుంబ సభ్యులు ఆమెను విడిచిపెట్టి నువ్వు రావాలని పలు మార్లు చెప్పడం రాణి ని కూడా చంపేస్తామని బెదిరించడం జరిగింది .నిండు గర్భిణి అయిన కోడల్ని నరికి చంపిన మామ శేఖర్ తన అత్తమామలు చెన్నయ్య అనూష బావమరిది కలిసి వంట చెరుకు తెచ్చేందుకు సమీప అటవీ ప్రాంతానికి వెళ్ళాడు శ్రావణి ఇంట్లో ఒంటరిగా ఉన్న ఆమెపై కక్షగట్టి అనువైన సమయం కోసం ఎదురుచూస్తున్న మామ కు ఇది చక్కటి అవకాశం అని ఒంటరిగా ఉన్న ఆమెపై గొడ్డలితో దాడి చేశారు ఆమె ప్రాణ భయంతో అరుస్తూ బయటకు పరుగులు తీసింది అయినా వెంబడించి మరి మెడపై నరికాడు స్థానికులు అక్కడికి చేరుకునేలోగా అక్కడి నుంచి పారిపోయాడు శ్రావణి అక్కడికక్కడే మృతి చెందింది. ఇంకెన్నాళ్లు ఏ కులదుహంకార హత్యలు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సోమవారం-20- అక్టోబర్ 2025

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## కాంగ్రెస్ నేత తోటకూర వజ్రేష్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**నాగారం, అక్టోబర్ 19 (తెలంగాణ ముచ్చట్లు):** మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు తోటకూర వజ్రేష్ యాదవ్ పూల బొక్క అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు కేక్ కట్ చేశారు. పార్టీ బలోపేతం దిశగా ఆయన చేస్తున్న కృషిని నాయకులు ప్రశంసించారు. మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చైతన్యం తీసుకువచ్చిన నాయకుడిగా వజ్రేష్ యాదవ్ గుర్తింపు పొందారని వారు తెలిపారు. యువతను రాజకీయాల్లోకి ప్రోత్సహిస్తూ పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్న ఆయనకు మరింత శక్తి, ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు మాదిరెడ్డి వెంకటరెడ్డి, పంగ హరిబాబు, సుర్వి శ్రీనివాస్ గౌడ్, అన్నం రాజు, సుమిత్ర సురేష్, సీనియర్ నాయకులు మామిళ్ల కృష్ణ యాదవ్, మాదిరెడ్డి రాజిరెడ్డి, మామిడాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## మండల ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలి.!

ఎమ్మెల్యే జారె

**అశ్వరావుపేట, అక్టోబర్ 19 (తెలంగాణ ముచ్చట్లు):** అన్నపురెడ్డిపల్లి మండలానికి కొత్త ఎమ్మార్వోగా నియమితులైన గంట ప్రతాప్ గండుగులపల్లిలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ, మండల అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయడానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. గ్రామస్థాయి సర్వేలు, భూసంబంధిత రికార్డులు, పంచాయతీ వ్యవస్థల్లో పారదర్శకత పెంపొందించడం అవసరమని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు అందే సేవల్లో నాణ్యత, సమయపాలన ఉండాలని అన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జారె తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు.



## చిల్కానగర్ డివిజన్ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు కార్పొరేటర్ బన్నాల

**చిల్కానగర్, అక్టోబర్ 19 (తెలంగాణ ముచ్చట్లు):** చిల్కానగర్ డివిజన్ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ప్రజలందరూ దీపావళి పండుగను కుటుంబ సమేతంగా, పిల్లాపాపలతో సంతోషంగా జరుపుకోవాలి. పటాకులు కాల్చేటప్పుడు భద్రతా జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి. ఈ దీపాల పండుగ ప్రతి ఇంటికి వెలుగులు, ఆనందాలు, ఐశ్వర్యం నింపాలని, లక్ష్మీదేవి ఆశీస్సులు చిల్కానగర్ డివిజన్ ప్రజలందరిపై కటాక్షంగా ఉండాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.దీపావళి పండుగ సందర్భంగా డివిజన్ వ్యాప్తంగా ఆనందం, ఉత్సాహం నెలకొన్నదని ఆమె పేర్కొన్నారు.

# గవాయ్ పై దాడి ఘటన మీద కేసు ఎందుకు నమోదు చేయడం లేదు

- నవంబర్ 1 న హైదరాబాద్ లో లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ.
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ.




**హసన్ పర్తి,అక్టోబర్ 19(తెలంగాణ ముచ్చట్లు):** దేశ రాజధానిలో అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగితే ఇంకా కేసులు ఎందుకు నమోదు చేయడం లేదని ఎన్నో కేసులను సుమోటో గా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు,న్యాయవ్యవస్థకు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి కనిపించడం లేదా అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం చింతగట్టులోని కేవీఎన్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఎంఆర్ పిఎస్ అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఎంఆర్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్‌మాదిగ అధ్యక్షతన జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని అన్నారు.ఈ దాడి జరిగి 12 రోజుల గడుస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం దారుణమని అన్నారు. జస్టిస్ గవాయ్ స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జీ ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిర్లక్ష్యం చేసి ఉండే వారా అని ప్రశ్నించారు.అందుకే జస్టిస్ బిఆర్ గవాయ్ మీద జరిగిన దాడి దళితులపైన జరిగిన దాడిగా చూస్తున్నామని దళితులు ఎంత ఉన్నత స్థానానికి కష్టపడి ఎదిగినా కుల రక్కసి వెంటాడుతుందని అందుకే గవాయి పై దాడి ఘటనను నిరసిస్తూ జాతీయ స్థాయిలో దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడుతున్నామని తెలిపారు. గవాయ్ పైన జరిగిన దాడి వల్ల దేశంలో ఉన్న దళితుల హృదయాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని కానీ 12 రోజులుగా ఎదురు చూస్తున్నా నేటికీ న్యాయం జరగలేదు కనుకనే ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగిందని తక్షణమే దాడి ఘటన మీద కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలని అలాగే ఈ ఘటన మీద సుప్రీం కోర్టు రిటైర్డు జడ్జీ చేత విచారణ జరిపించి దీని వెనుక ఉన్న శక్తులను గుర్తించి ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా సహించేది లేదని చీఫ్ జస్టిస్ పై దాడి విషయంలో న్యాయాన్ని కోరుతూ నవంబర్ 1 న లక్షలాది మందితో ఛలో హైదరాబాద్ పేరుతో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తామని ఈ ర్యాలీలో ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోఎంఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటస్వామి మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ,ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు బండారి సురేందర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు బొడ్డు దయాకర్ మాదిగ,బోర్ర బిక్షపతి మాదిగ,బుర్రి సతీష్ మాదిగ,మంద రాజు మాదిగ,జెపి లత మాదిగ ,పుల్ల శ్రీనివాస్,వెంకటరత్నం మాదిగ,ఎంఎస్పి జాతీయ నేత మంద కుమార్,ఎంఎస్పి సీనియర్ నాయకులు పుట్ట రవి మాదిగ,విహెచ్ పిఎస్ నాయకులు గోపాల రావు,ఎంఎస్పి సీనియర్ నాయకుడు ఆరెపల్లి పవన్ మాదిగ,ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు రాజారపు భిక్షపతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు

# సురక్షిత దీపావళి కోసం 108 సేవ పిలుపు



ఈఎంఆర్ఐ స్టేట్ హెడ్ సుధాకర్




**పెద్దమందడి,అక్టోబర్19(తెలంగాణ ముచ్చట్లు):** దీపావళి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ 108 జీవీకే -ఈఎంఆర్ఐ హైదరాబాద్ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు సురక్షితంగా పండుగను జరుపుకోవాలని, నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు.108 ఈఎంఆర్ఐ స్టేట్ హెడ్ సుధాకర్ తెలిపారు, గత సంవత్సరాల అనుభవాల ప్రకారం, దీపావళి పండుగ సమయంలో సాధారణ రోజుకి పోలిస్తే 5-10 శాతం వరకు ప్రమాదాలు పెరుగే అవకాశం ఉంది. ముఖ్యంగా టపాసుల వల్ల కాలిన గాయాలు, రోడ్డు ప్రమాదాలు, శ్వాసకోశ సంబంధిత ఇబ్బందులు అధికంగా ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ 256-300 వరకు ప్రమాదాలు జరుగుతున్నాయని గణాంకాలు చూపుతున్నాయి. పండుగలో టపాసులు సరైన విధంగా కాల్చకపోవడం, ధ్వని అధికంగా వచ్చే టపాసులు వాడడం ప్రధాన ప్రమాదాల కారణమని ఆయన గుర్తించారు.అత్యవసర పరిస్థితుల కోసం రాష్ట్రవ్యాప్తంగా 108 అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచబడి, 24 గంటలుగా సంఘటన స్థలానికి వీలైనంత త్వరగా చేరుకునేందుకు బృందం సిద్ధంగా ఉంది. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినపుడు తక్షణం 108 కు కాల్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

## వేలేరు రైతుల డిమాండ్

**వేలేరు, అక్టోబర్ 19 (తెలంగాణ ముచ్చట్లు):**


వేలేరు మండలం కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని స్థానిక రైతులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటివరకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో దళారుల దౌర్జన్యానికి వారు గురవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం వడ్ల ధర క్వింటాల్‌కు ₹2,380గా ఉండగా, దళారులు మాత్రం ₹2,100కే కొనుగోలు చేస్తున్నారని రైతులు తెలిపారు. ఇదే విధంగా మక్కజొన్నకు మద్దతు ధర ₹2,420 ఉండగా, దళారులు ₹2,050కే కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాదు, ఒక సంచిలో కిలో నుండి రెండు కిలోల వరకు మట్టి తీసివేస్తూ రైతులను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి పరిస్థితుల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను దళారుల బారినుంచి రక్షించాలని విజ్ఞప్తి చేశారు.

### ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి: రైతు జల్తారి రవి యాదవ్



**స్థానిక రైతు జల్తారి రవి యాదవ్ మాట్లాడుతూ, "ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి ఎదురవుతోంది. పంట చేతికొచ్చినా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ఆలస్యం చేస్తోంది. ఆ అవకాశాన్ని దళారులు వాడేసుకుంటున్నారు. ప్రభుత్వం చెప్పే మద్దతు ధర కేవలం పుస్తకాలపైనే మిగిలిపోతోంది. మేము చెమటోడ్చి పండించిన ధాన్యం సరైన ధర దక్కకపోవడంతో అప్పులపాలు అవుతున్నాం. ఇలాగే కొనసాగితే రైతు కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోవడం కష్టమవుతుంది. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి" అని వేదన వ్యక్తం చేశారు.**

## రాజోలిలో ఫైనాన్స్ పేరుతో దందా బీభత్సం



తెలంగాణ ముచ్చట్లు జోగులాంబ గద్వాల జిల్లా

రాజోలి మండల కేంద్రం లో రోజు రోజు కీ కొంతమంది ఫైనాన్స్ పేరుతో పేద ప్రజల రక్తం పీలుస్తున్నారు తక్కువ మోతాదులో ఇచ్చిన డబ్బు కన్నా అసహ్యమైన వడ్డీలు వసూలు ఎక్కువ చేస్తున్నారు పేదవాళ్లు అప్పుల భారం అనే బరువుతో నలిగి కూలిపోతున్నారు ఇలా కొనసాగితే, మన రాజోలిలో ఆత్మహత్యల పరిస్థితులు తప్పవు అని దీనిపై అధికారులు వెంటనే రంగంలోకి దిగాలి అంటూ అక్రమ వడ్డీ దందాలను అణచివేయాలి అంటూ నిరపరాధ ప్రజలకు న్యాయం చేయాలి ఇకపై ఫైనాన్స్ మాఫియాలకు ఇక తాళం వేయాలి అంటూ పేద ప్రజల ప్రాణాలు వడ్డీల కింద నలగిపోకముందే ప్రభుత్వం వెంటనే కట్టిన చర్యలు తీసుకోవాలి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక







# దివ్యాంగ చిన్నారులతో దీపావళి జరుపుకున్న ఎంపీ డా. కడియం కావ్య

**హనుమకొండ,అక్టోబర్ 19 (తెలంగాణ ముచ్చట్లు):** హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంకు చెందిన మానసిక దివ్యాంగ చిన్నారులు ఆదివారం దీపావళి పండుగను పురస్కరించుకుని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్యను కలిశారు. కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయానికి వచ్చిన చిన్నారులు స్వయంగా తయారు చేసిన దీపాలను అందజేస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులను ఆప్యాయంగా పలకరించిన ఎంపీ డా. కడియం కావ్య, వారి ఆరోగ్యం, విద్యా ప్రగతి గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆమె "దీపావళి అనేది చీకటిని తొలగించి వెలుగు పంచే పండుగ మాత్రమే కాదు, మన హృదయాల్లో ప్రేమ, ఆనందం వెలిగించే ఉత్సవం కూడా. ప్రతి ఇంటిలో వెలుగు దీపమెలా ప్రకాశిస్తుందో, ప్రతి మనసులోనూ సానుభూతి, స్నేహం వెలగాలి" అని తెలిపారు. మానసిక దివ్యాంగ చిన్నారులు అందజేసిన దీపాలు తన హృదయంలో ప్రత్యేక వెలుగుని నింపాయని, వారి చిరునవ్వులు నిజమైన దీపావళి వెలుగుల్లా అనిపించాయని ఎంపీ అన్నారు. ప్రత్యేక అవసరాలున్న చిన్నారులు సమాజంలో సగౌరవంగా జీవించే వాతావరణం ఏర్పడేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు.తరువాత ఎంపీ డా. కడియం కావ్య చిన్నారులకు స్వీట్లు తినిపించి, వారికి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లికాంబ మనోవికాస కేంద్రం వ్యవస్థాపకురాలు రామలీల, ఈసీ సభ్యుడు కళ్యాణ్, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఈ దీపావళి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

## ఎంపీ డా. కడియం కావ్య ఆకాంక్ష

**హనుమకొండ,అక్టోబర్ 19 (తెలంగాణ ముచ్చట్లు):** దీపావళి పర్వదినం సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపి సంతోషం, సిరి, ఐశ్వర్యం ప్రసాదించాలని ఆమె ఆకాంక్షించారు.దీపావళి అనేది చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నమని, చీకటిని పారద్రోలుతూ వెలుగులు నింపే పండుగగా జరుపుకుంటామని ఎంపీ పేర్కొన్నారు. దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పండుగ ప్రతి ఇంటిలో ఆనందాన్ని, సుఖశాంతిని కురిపించాలని కోరుకున్నారు.

ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యాన్ని ఆహ్వానించే దీపావళి పండుగ నాడు లక్ష్మీదేవి ప్రతి కుటుంబాన్నీ సకల శుభాలతో అనుగ్రహించాలని ఎంపీ ఆకాంక్షించారు. బాణాసంచా కాల్చేటప్పుడు ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని, భక్తి శ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని సూచించారు.





# క్రికెట్‌తో సేదదీరిన హైడ్రా సిబ్బంది

**హైదరాబాద్,అక్టోబర్ 19 (తెలంగాణ ముచ్చట్లు):** నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి నిత్యం కృషి చేసే హైడ్రా సిబ్బంది శనివారం క్రికెట్ ఆటతో సేదదీరారు. వర్షాకాలం కారణంగా ప్రజావసరాల కష్టాలను ఎదుర్కొంటూ ఉన్న సిబ్బంది, వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే ఫతుల్లుగుడాలోని హైడ్రా క్రీడా మైదానంలో ఫ్లడ్‌లైట్ కాంతిలో క్రికెట్ ఆటను ఆస్వాదించారు.

హైడ్రా అసెట్స్ ప్రొటెక్షన్, డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగాల సిబ్బంది రెండు జట్లుగా విభజించుకుని 'నువ్వ నేనా' అనే స్ఫూర్తితో పోటీ పడ్డారు. హైడ్రా కమిషనర్ ఏ.వీ. రంగనాథ్, అదనపు కమిషనర్ ఎన్. అశోక్ కుమార్, అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య, అదనపు కమిషనర్ అడ్మిన్ ఆర్. సుదర్శన్ నేతృత్వంలో జట్లు సమన్వయంగా క్రికెట్ ఆడినాయి.

హైడ్రా అదనపు కమిషనర్ అడ్మిన్ సుదర్శన్ బౌలింగ్ చేసి వికెట్లు పడగొట్టగా, కమిషనర్ రంగనాథ్ మరియు అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య చక్కటి బ్యాటింగ్ తో పరుగుల వర్షం కురిపించారు. హైడ్రా అదనపు కమిషనర్ అశోక్ కుమార్ అంపైరింగ్ బాధ్యతలు నిర్వర్తించగా, పీఆర్వో వేణుగోపాల నాయుడు ఆటగాళ్లతో పాటు ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని నింపారు. శనివారం అర్ధరాత్రి వరకు సాగిన ఈ క్రికెట్ ఆట హైడ్రా సిబ్బందికి సేదదీరటంతో పాటు, కలసికట్టుగా పనిచేయడానికి క్రీడల దోహదం ఉంటుందని కమిషనర్ రంగనాథ్ అన్నారు. "నిత్యం అదే ఉత్సాహంతో పని చేస్తూ, నగర ప్రజల మన్ననలు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నాం" అని వ్యాఖ్యానించారు.

# "క్రీడా మైదానంలో కలిసిన పెన్ను – గన్ను స్నేహం"

**వేలేరు,అక్టోబర్19(తెలంగాణ ముచ్చట్లు):**

వేలేరు మండలం పీచర గ్రామంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో భాగంగా పోలీసులు మరియు పత్రికా విలేకరుల మధ్య ఆదివారం ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ జరిగింది. ఉత్సాహంగా సాగిన ఈ పోటీలో రెండు జట్లు తమ ప్రతిభను చాటాయి.మొదటి మ్యాచ్‌లో పోలీసుల జట్టు 8 ఓవర్లలో 36 పరుగులు చేయగా, పత్రికా విలేకరుల జట్టు 38 పరుగులు చేసి విజయం సాధించింది. రెండో మ్యాచ్‌లో పత్రికా విలేకరులు 6 ఓవర్లలో 32 పరుగులు సాధించగా, పోలీసులు 35 పరుగులు చేసి మ్యాచ్‌ను సమంగా నిలిపారు.మ్యాచ్ అనంతరం రెండు జట్లు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ స్నేహభావంతో కార్యక్రమాన్ని ముగించాయి.



# ప్రైవేట్ విద్యాసంస్థల దందా.. విద్య హక్కు ఎక్కడ పోయింది?

విద్య ప్రతి పౌరుడికి హక్కు. అది రాజ్యాంగం ఇచ్చిన హామీ. కానీ ఆ హక్కు నేటి పరిస్థితుల్లో కేవలం పుస్తకాలలోనే మిగిలిపోయినట్టు కనిపిస్తోంది. సమాజంలో ఒకప్పుడు గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలు జ్ఞానదాతలుగా నిలిచిన రోజులుండేవి. ఇప్పుడు ఆ స్థానాన్ని పూర్తిగా ప్రైవేట్ విద్యాసంస్థలు ఆక్రమించుకున్నాయి. పేద, మధ్యతరగతి కుటుంబాల గుండెల్లో కలలు నాటిన చదువు, ఇపుడు భయపెట్టే బరువైన ఫీజులతో వణికిస్తోంది. డాక్టర్, ఇంజనీర్, సివిల్స్ అధికారి కావాలని కలలు కంటున్న ప్రతి చిన్నారి వెనుక తల్లిదండ్రుల కష్టార్జిత సంపాదన కన్నీటి చుక్కగా కారిపోతోంది. ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలు, కార్పొరేట్ అకాడమీలు అనే పేరుతో నేటి విద్యా వ్యవస్థను పూర్తిగా వ్యాపార రంగంగా మార్చేశారు. నెలకు ఐదు వేల నుంచి ఐదు లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తూ, విద్యను గౌరవించే హక్కును కాకుండా కొనుగోలు చేసే సరుకుగా మార్చేశారు. పేదరికంలో ఉన్న తల్లిదండ్రులకి ఇది ఎంచుకునే అవకాశం కాదు, బలవంతపు నిర్ణయం. తమ పిల్లలు వెనుకపడకూడదనే ఆందోళనతో అప్పులు తీసుకొని ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తారు. చదువు కోసం ఇల్లు అమ్మే స్థితి కూడా వస్తోంది. ఇంతగా కష్టపడినా, ఆ విద్యా ప్రమాణాలు నిజంగానే అంత ఉన్నతమా అనే ప్రశ్న ఇంకా సమాధానం కోసం ఎదురుచూస్తూనే ఉంది. ప్రభుత్వ పాఠశాలలు ఒకప్పుడు సమాజానికి బలమైన పునాది అయ్యాయి. ఫీజు లేకుండా విద్య, ఉచిత పుస్తకాలు, మధ్యాహ్న భోజనం వంటి పథకాలతో వెనుకబడిన వర్గాల పిల్లలు చదువుకి మరింత చేరువయ్యారు. కానీ నేటికాలంలో ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోవడమే మానేశారు. సదుపాయాలు లేకపోవడం, ఉపాధ్యాయుల కొరత, భవనాల దుస్థితి వీటన్నింటి ఫలితంగా ప్రజలలో ప్రభుత్వ



విద్యపై నమ్మకం క్రమంగా తగ్గిపోయింది. ఆ ఖాళీని ప్రైవేట్ సంస్థలు అవకాశంగా మలుచుకుని బలమైన మార్కెట్‌ను నిర్మించుకున్నాయి.

విద్యాసంస్థల ప్రకటనలు చూస్తే నిజ జీవితానికి ఎంత దూరమో అర్థమవుతుంది. ఫలానా అకాడమీ నుంచి వెయ్యి ర్యాంకులు, లక్షల జీతాలతో ఉద్యోగాలుఇలాంటి ఆకర్షణీయమైన మాటలతో విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రులలో కృత్రిమ ఆశలను నాటుతున్నారు. ఆ ఆశ తీరని సమయంలో మానసిక ఒత్తిడి, మనస్తాపం, కొన్ని సందర్భాల్లో ఆత్మహత్యల దాకా పిల్లలు వెళ్తున్నారు. విద్య అంటే జ్ఞానం కాదు, మార్కులు, ర్యాంకులు అన్న భావన సమాజంలో నాటుకుపోతుంది. ఇలాంటి పరిస్థితిలో విద్య యొక్క అసలు భావం కనుమరుగవుతోంది.

ప్రైవేట్ విద్యాసంస్థలకు నియంత్రణలు ఉండాలి. ఫీజులపై పారదర్శక విధానాలు తప్పనిసరి కావాలి. విద్యను వ్యాపారంగా మార్చే సంస్కృతిపై ప్రభుత్వం కఠినంగా స్పందించాలి. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, సమానమైన నాణ్యతను అందిస్తేనే పరిస్థితి మారుతుంది. విద్యాసంస్థలు కేవలం ర్యాంకులు రాబట్టే కోచింగ్ ఫ్యాక్టరీలు కాకుండా, మానవ విలువలు నేర్పే స్థలాలుగా మారాలి. విద్య హక్కు అనేది మాటల్లో కాదు, ప్రతి విద్యార్థి జీవితంలో ప్రతిబింబించాలని దేశం గుర్తు చేసుకోవాల్సిన సమయం ఇది. విద్య గౌరవించబడాలంటే ముందుగా విద్యార్థి గౌరవింపబడాలి. చదువు కొనలేని హక్కు కాదు, ప్రతి మనస్సులో వెలిగే దీపమని సమాజం అర్థం చేసుకునే వరకు ఈ పోరాటం కొనసాగాలి.

ప్రైవేట్ విద్యాసంస్థల చట్రంలో మరొక చేదు నిజం ఉంది. డొనేషన్ అనే పేరుతో తల్లిదండ్రులపై పడుతున్న అదనపు భారం గురించి ఎవరూ బహిరంగంగా మాట్లాడటానికి కూడా ధైర్యం చేయడం లేదు. అడ్మిషన్ లెటర్ కోసం లక్షల రూపాయలు తీసుకుంటూ, రసీదు కూడా ఇవ్వని విద్యాసంస్థలు ఉన్నాయన్న విషయం అందరికీ తెలుసు. కానీ భవిష్యత్తు కోసం అన్న భావనతో తల్లిదండ్రులు మౌనంగా ఆ మొత్తాన్ని చెల్లించేస్తున్నారు. ఇది కేవలం ఆర్థిక దోపిడీ మాత్రమే కాదు, ఒక హక్కుపై జరుగుతున్న దాడి కూడా. విద్య అందరికీ సమానంగా అందాలి అన్న రాజ్యాంగ స్ఫూర్తి ఈ దందాలో పూర్తిగా నశించింది. ఇంకా ఒక ముఖ్యమైన అంశరుబోధనలో మానవీయతకు స్థానం తగ్గిపోవడం. ఉపాధ్యాయులు గైడ్‌లు కాదు, ప్రైవేట్ జాబ్ ప్రెషర్‌లో ఉన్న ఉద్యోగుల్లా మారిపోతున్నారు. టార్గెట్లు, ఫలితాలు, ఫలితాల ఆధారంగా ఇన్సెంటివ్‌లు అనే విపరీతమైన వాణిజ్య విధానం వారి బోధనా పద్ధతులపై గీతలు గీసింది. పిల్లల అభిరుచులు, మనోభావాలు, మానసిక ఆరోగ్యం గురించి ఆలోచించేందుకు సమయం కూడా ఇవ్వడం లేదు. విద్యార్థి ఒక వ్యక్తి కాదు, ఒక రోల్ నంబర్ మాత్రమే అయిపోతున్న దశకు చేరుకున్నాం. ఈ మార్పు సమాజంలో సున్నితత్వాన్ని తగ్గిస్తూ, పోటీ మానసికతను ఆగ్రహంగా మార్చేస్తోంది.

విద్య అంటే కేవలం ఉద్యోగం కోసం పొందే అర్హత కాదు. అది ఆలోచించే శక్తిని పెంపొందించాలి, బాధ్యత గల పౌరుడిగా తీర్చిదిద్దాలి. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో విద్య ఈ లక్ష్యం నుంచి చాలా దూరంలోకి వెళ్లిపోయింది. మన దేశంలో విద్యా వేదికలు స్ఫూర్తి కేంద్రాలుగా ఉండాలి. కానీ అవి ఇప్పుడు 'బ్రాంచ్ ఓపెనింగ్' పేరుతో వ్యాపార విస్తరణ కేంద్రాలుగా మారాయి. ప్రతి పట్టణంలో ఒక కార్పొరేట్ స్కూల్, ప్రతి నగరంలో ఒక భారీ అకాడమీఇది అభివృద్ధి కాదు, అసమానతల పెరుగుదల. ఈ పరిస్థితిలో మార్పు కోసం సమాజమే ముందుకు రావాలి. తల్లిదండ్రులు కలిసి ఫీజులపై ప్రశ్నించాలి. ప్రభుత్వాలు బాధ్యత తీసుకొని ప్రజా విద్యను పునరుద్ధరించాలి. గ్రామంలో ప్రభుత్వం పాఠశాల ఉన్నా, పట్టణంలో కార్పొరేట్ స్కూల్ ఉన్నా, రెండు చోట్లా నాణ్యమైన విద్య అందేలా వ్యవస్థ మారాలి. అప్పుడు మాత్రమే 'విద్య హక్కు' అన్న మాట కేవలం నినాదంగా కాకుండా, ప్రతి ఇంటి పిల్లల కళ్లల్లో నిండే నిజమైన ఆశగా మారుతుంది.

విశ్లేషణ : మునిగాల రాజు
పాత్రికేయులు, 8897975262

# జీఎస్టీ ధమాకా.. అమ్మకాల మోత

జీఎస్టీ రేట్ల తగ్గింపుతో పండగ సీజన్‌లో దేశవ్యాప్తంగా అమ్మకాల మోత మోగిందని కేంద్ర ఆర్థికశాఖ వెల్లడించింది. దీపావళి వెలుగుల కంటే అమ్మకాల వృద్ధే దేదీప్యమానంగా వెలిగిపోయినట్లు పేర్కొంది. వాహన రంగం నుంచి ఇకామర్స్ వరకు ప్రతి రంగంలో ఈ వెలుగులు స్పష్టంగా కనిపించాయని వెల్లడించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేవలం జీఎస్టీ రేట్లు తగ్గించడమే కాకుండా వినియోగదారుల నైతిక స్థైర్యాన్ని పెంచారని, దీనివల్ల నవరాత్రుల్లో దేశంలో అతిపెద్ద వినియోగతరంగాలను సృష్టించిందని పేర్కొంది. పండగలు, వివాహాల సీజన్ టర్నోవర్ రూ.7 లక్షల కోట్లను మించిపోయింది. దేశీయంగా ఇటీవలి కాలంలో వినియోగదారులు పెద్దఎత్తున చేసిన ఖర్చు ఇదే. పాత జీఎస్టీ రేట్ల చివరి రోజైన సెప్టెంబర్ 21న రూ.1.18 లక్షల కోట్ల మేర ఉన్న డిజిటల్ చెల్లింపులు, 22వ తేదీకల్లా అవి పది రెట్లు పెరిగి రూ.11.31 లక్షల కోట్లకు ఎగబాకాయి. ఢిల్లీలో పండుగ విక్రయాలు రూ.75 వేల కోట్లమేర జరిగినట్లు అంచనా. రూ.2,500లోపు దుస్తులపై రేట్లు తగ్గించడం వల్ల అహమ్మదాబాద్ నూలు వస్త్ర డిమాండ్ సుమారు 10% పెరిగింది.

వినియోగవస్తువుల అమ్మకాలు 4045% పెరిగాయి. ఇందులో ప్రీమియం ఉత్పత్తులు ముందు వరుసలో ఉన్నాయి. హేయర్ సంస్థ 85% వృద్ధిని ప్రకటించింది. రూ.2.5 లక్షలకుపైబడిన ధరలున్న 85, 100 అంగుళాల టీవీలు దాదాపు అన్నీ అమ్ముడుపోయాయి. రిలయన్స్ రిటైల్ అమ్మకాలు గత ఏడాదితో పోలిస్తే 2025% పెరిగాయి. ఇందులో భారీ తెరల టీవీలు, స్మార్ట్‌ఫోన్లు అధికంగా ఉన్నాయి. విజయ్‌సేల్స్, ఎల్‌జీ, గోద్రెస్ అప్లయిన్సెన్ అన్నీ రెండంకెల వృద్ధిని ప్రకటించాయి. అమెజాన్ ఇండియాను ఈ పండగల సీజన్‌లో 276 కోట్ల సార్లు వినియోగదారులు సందర్శించారు. ఇందులో 70% మంది ద్వితీయ, తృతీయశ్రేణి నగరాలవారే. మెట్రో నగరాల్లో అమెజాన్‌కు అదే రోజు, మరుసటి రోజు డెలివరీలు 29% పెరిగాయి. ద్వితీయ, తృతీయ శ్రేణినగరాల్లో రెండు రోజుల్లో చేసే డెలివరీలు 37% ఎగబాకాయి. తద్వారా ఇకామర్స్ గ్రామీణ, పట్టణ శివారుప్రాంతాల్లోకి వెళ్లినట్లు స్పష్టమవుతోంది. మీషో ప్లాట్‌ఫామ్‌నూ 206 కోట్ల సార్లు వినియోగదారులు సందర్శించారు. దసరా వారంలోనే 117 మిలియన్ గంటలు షాపింగ్ చేశారు. మారుతీ సుజుకీ ఇండియా ధన్‌తేరస్ సందర్భంగా 50,000 కార్లకు పైగా విక్రయిస్తామని అంచనా వేసింది. హ్యుందాయ్ మోటార్ ఇండియా గత ఏడాది 14,000 కార్లను విక్రయించగా, ఈసారి 20 శాతానికి పైగా వృద్ధి నమోదు చేస్తామని తెలిపింది. 'సుమారు 41,000 డెలివరీలు చేశాం. మరో 10,000 మంది ఆదివారం డెలివరీలు తీసుకుంటామని తెలిపార'ని మారుతీ సుజుకీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (మార్కెటింగ్ అండ్ సేల్స్) పార్థో బెనర్జీ వెల్లడించారు.




# హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో ఏఐ వల్ల ఉద్యోగాల కోత ఉండదు: సీఈవో

ప్రైవేటు రంగానికి చెందిన బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ (HDFC Bank) తమ సంస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కారణంగా ఉద్యోగ కోతలు ఉండబోవని స్పష్టం చేసింది. బ్యాంకు ప్రస్తుతం జెనరేటివ్ ఏఐ సహా పలు సాంకేతిక రంగాల్లో ప్రయోగాలు చేపడుతోందని, వాటి ఫలితాలు వచ్చే 1824 నెలల్లో కనిపిస్తాయని హెచ్‌డీఎఫ్‌సీ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ శశిధర్ జగదీశ్ తెలిపారు. తమ బ్యాంక్‌లో ఏఐ వల్ల ఎటువంటి ఉద్యోగాల కోత ఉండదని, ఏఐ వినియోగం ద్వారా బ్యాక్‌ఎండ్ సిబ్బందిని ఫ్రంట్ ఎండ్ లేదా టెక్నాలజీ వైపు మళ్లించే అవకాశాలున్నాయ




ని ఆయన పేర్కొన్నారు. ఏఐ ప్రభావంతో పలు రంగాల్లో ఉద్యోగాలు తగ్గిపోతాయన్న ఆందోళనల నడుమ ఆయన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

గత ఆరు నెలల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 5,000 మందిని నియమించుకుందని, దీంతో సెప్టెంబర్ చివరి నాటికి సిబ్బంది సంఖ్య 2.20 లక్షలకు చేరిందని శశిధర్ జగదీశ్ తెలిపారు. భారత మార్కెట్లో ఫైనాన్షియల్ సర్వీసులకు విస్తారమైన అవకాశాలు ఉన్నాయని, వినియోగదారులతో నేరుగా కనెక్ట్ అయ్యే ఫ్రంట్‌లైన్ సిబ్బంది అవసరం మరింత పెరుగుతుందని ఆయన అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించి, వినూత్న ఆవిష్కరణల ద్వారా ముందుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రస్తుతం సాంకేతిక రంగంలో బ్యాంకు ప్రయత్నాలు కొనసాగిస్తోందని, సరైన సమయం వచ్చినప్పుడు వాటిని వెల్లడిస్తామని ఆయన అన్నారు. బ్యాక్‌ఎండ్ సిబ్బందిని తగ్గించి వారినే ఫ్రండ్‌ఎండ్‌లో వినియోగించుకుంటామన్నారు.

# 24ఏళ్ల యువతిని పెళ్లాడిన 74ఏళ్ల తాతయ్య!

సాధారణంగా పెళ్లికి వయసుతో సంబంధం లేదంటుంటారు. అలాంటి వివాహాలను కూడా మనం చాలా చూశాం. ఇదే క్రమంలో టార్మాన్ అనే 74 ఏళ్ల వ్యక్తి తన కంటే 50 సంవత్సరాలు చిన్నదైన యువతిని పెళ్లాడాడు. అయితే, ఈ పెళ్లి కోసం ఆ యువతికి ఆ వ్యక్తి ఏకంగా రూ.2 కోట్లు కన్యాశుల్కం (ఎదురు కట్నం) చెల్లించాడు. ఇండోనేసియాలో జరిగిన ఈ వివాహం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.



అసలేం జరిగిందంటే.. టార్మాన్ (74), అరికా(24)ల వివాహం తూర్పు జావా ప్రావిన్స్‌లోని పాసిటన్ రీజెన్సీలో అక్టోబరు 1న జరిగింది. ఈ వివాహం చేసుకునేందుకు గాను టార్మాన్ ఆ యువతికి దాదాపు రూ.2 కోట్లు చెల్లించాడు. అయితే ఫొటోగ్రాఫర్‌లకు మాత్రం డబ్బులు ఇవ్వకుండా తప్పించుకున్నారట. పెళ్లి అయిన తర్వాత తమకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించకుండా నవదంపతులు అదృశ్యమయ్యారని ఆ సంస్థ ఆరోపించింది. దీనిపై పోలీసులకు ఫిర్యాదు కూడా చేసింది. ఆ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం.. వధువుకు తొలుత రూ.60లక్షలు ఇవ్వాలని నిర్ణయించారు. కానీ, వివాహ వేడుక సమయంలో ఏకంగా రూ.1.8కోట్లు చెల్లించారట. ఇక పెళ్లికి వచ్చిన అతిథులకు కూడా కొంత డబ్బును రిటర్న్ గిఫ్ట్‌లుగా ఇచ్చారు.

ఈ వేడుకలు ముగిసిన కొద్దిసేపటికీ.. నవదంపతులు అదృశ్యమయ్యారు. వారిని కాంటాక్ట్ అయ్యేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లభించలేదు. దీంతో వారు పోలీసులను ఆశ్రయించగా.. టార్మాన్ వివాహ చర్చనీయాంశమైంది. ఇక, ఈ వివాహం వద్దు అంటూ ఆ యువతిని తాము ముందే హెచ్చరించామని వధువు తరఫు బంధువులు ఓ వార్తా సంస్థతో పేర్కొన్నారు. అయినప్పటికీ.. ఆమె తమ మాటలను పట్టించుకోలేదన్నారు. ఈ నేపథ్యంలో తమ వివాహంపై వస్తున్న కథనాలపై టార్మాన్ స్పందించారు. వధువుకు డబ్బు చెల్లించిన విషయం నిజమేనని ధ్రువీకరించారు. అయితే, విడిపోయారంటూ వచ్చిన వార్తలను ఖండించారు. మేము కలిసే ఉన్నామని స్పష్టం చేశారు. ఇదే క్రమంలో వారు హనీమూన్‌కు వెళ్లారంటూ వధువు తరఫు కుటుంబం వెల్లడించింది. ఇక, ఆ సంస్థ చేసిన ఫిర్యాదుపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# 54 వస్తువుల ధరల తగ్గింపును పర్యవేక్షిస్తున్నాం

## ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థపై గణనీయ ప్రభావాన్ని చూపుతున్నాయని, ఆశించిన ప్రయోజనాలు వినియోగదార్లకు చేరుతున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. దేశ వ్యాప్తంగా 54 వస్తువుల ధరల తగ్గింపును పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. పండగ సీజన్‌లో కొనుగోళ్లు భారీగా పెరిగాయన్నారు. శనివారం దిల్లీలో కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో సంయుక్తంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

3,169 ఫిర్యాదులొచ్చాయ్: నవరాత్రి వేడుకల తొలిరోజు (సెప్టెంబరు 22) నుంచి జీఎస్టీ శ్లాబ్‌ల తగ్గింపు అమల్లోకి వచ్చినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. జీఎస్టీ సంస్కరణల ఫలితంగా కొనుగోళ్లు పెరిగాయి. కొన్ని వస్తువుల విషయంలో వ్యాపార సంస్థలు జీఎస్టీ రేటు తగ్గింపుతో వచ్చిన లాభాలను అంతకంటే ఎక్కువ మొత్తంలో వినియోగదారులకు అందించాయి. కాకపోతే కొన్ని సంస్థలు జీఎస్టీ తగ్గింపునకు అనుగుణంగా ధరలు తగ్గించకపోవడంపై వినియోగదారుల వ్యవహారాల శాఖకు 3,169 ఫిర్యాదులు కూడా వచ్చాయి. మొత్తం 94 ఫిర్యాదులను ఆ శాఖ పరిష్కరించింది. వినియోగదారుల ఫిర్యాదులను మరింత వేగంగా పరిష్కరించేందుకు గ్రీవెన్స్ రిపోర్టింగ్ పోర్టల్‌లో కొత్త ఫీచర్‌ను తీసుకురానున్నామని, దీని ద్వారా ఫిర్యాదులు ఆయా ప్రాంతాల చీఫ్ కమిషనర్లకు నేరుగా చేరతాయని నిర్మలా సీతారామన్ తెలిపారు.



జీఎస్టీ సంస్కరణల ఫలితంగా ఈ ఏడాది అదనంగా రూ.20 లక్షల కోట్ల ఎలక్ట్రానిక్స్ వినియోగం జరగనుందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. అమెరికాకు స్మార్ట్ ఫోన్ల ఎగుమతుల్లో భారత్ పొరుగు దేశాలను అధిగమించింది. ఇది దేశానికి పెద్ద విజయం. రిటెయిల్ చైన్ డేటా ప్రకారం, దేశవ్యాప్తంగా ఈ సంవత్సరం నవరాత్రి సమయంలో అమ్మకాలు గత సంవత్సరం కంటే 2025 శాతం పెరిగాయి. ఉదాహరణకు 85 అంగుళాల టీవీల విభాగంలో స్టాక్ మొత్తం అమ్ముడైంది. ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులపై డిమాండ్ పెరగడం.. తయారీ రంగంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతోంది. ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీ రెండంకెల వార్షిక సమ్మిళిత వృద్ధి రేటు (సీఏజీఆర్)కు పెరిగింది. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం ప్రత్యక్షంగా 25 లక్షల మందికి ఉపాధి కల్పిస్తోంది. పెద్ద కంపెనీల ఉత్పత్తులు 20 శాతం వరకు భారత్‌లోనే తయారవుతున్నాయి.

జీఎస్టీ సంస్కరణలు.. ఏడాదిన్నర పాటు రూపుదిద్దుకున్న ప్రణాళికలో భాగమని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. 'ఈ సంవత్సరం నవరాత్రిని ఇంత ప్రత్యేకంగా చేసినందుకు ప్రధాన మంత్రి, ఆర్థిక మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నా. మార్కెట్, పరిశ్రమలు, వ్యాపార వర్గాలతో పాటు ప్రజల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంద'ని గోయల్ పేర్కొన్నారు.

# అందరూ పిస్తా తినవచ్చా?



ఆరోగ్యం బాగుండాలి అంటే మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి. లేదంటే అనారోగ్య సమస్యలు వచ్చే ఆస్కారం ఉంది. డ్రై ఫ్రూట్స్ వల్ల విటమిన్లు అందుతాయి.కానీ అందులో కొన్ని తినడం వల్ల మాత్రం కొందరికి మేలు జరగదు అంటున్నారు నిపుణులు. ఇక పిస్తా గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. మరి ఈ పిస్తాను ఎవరు తినాలి? ఎవరు తినకూడదు అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. పిస్తా పప్పులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. పొటాషియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, కాపర్, యాంటీ ఆక్సిడెంట్లు, ప్రోటీన్లు, విటమిన్ దీ6, ఫైబర్, కాల్షియం, ఐరన్ వంటివి ఎక్కువగా ఉంటాయి. వీటిని తింటే శరీరానికి కావాల్సిన శక్తి లభిస్తుంది. దీంతో అలసట, బలహీనతకు చెక్ చెప్పవచ్చు. ఎన్నో ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొందరు పిస్తా పప్పు తినకూడదని వైద్యులు చెబుతున్నారు. ఇంతకీ ఎవరు తినకూడదు అంటే.. ఇటీవల కిడ్నీ సమస్యల కేసులు పెరుగుతున్నాయి. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడటం అనేది సర్వసాధారణమైంది. ఇలాంటి వారు కూడా పిస్తా పప్పులు తినకూడదు. ఎందుకంటే వీటిలో ఆక్సలేట్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది మూత్రపిండాల్లో రాళ్ల సమస్యను మరింత పెంచుతుంది. దీన్ని తినడం వల్ల కిడ్నీల్లో రాళ్లు రావడం లేదా కిడ్నీల పని తీరు దెబ్బతినడం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ప్రస్తుత టెక్ యుగంలో దీర్ఘకాలిక వ్యాధుల ముప్పు పెరిగింది అనేది కాదనలేని వాస్తవం. పేలవ జీవనశైలి కారణంగా చాలామంది అధిక బరువుతో బాధపడుతున్నారు. ఈ సమస్య నుంచి బయట పడటానికి రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే బరువు తగ్గాలనుకునే వారు పిస్తా పప్పులు తినకూడదు. ఎందుకంటే వీటిలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. ఇవి బరువును మరింత పెంచుతాయి. కొందరు రెగ్యూలర్ గా మందులు వాడుతుంటారు. అలాంటి వారు కూడా ఈ పిస్తాను తినకపోవడమే బెటర్. ఎందుకంటే ఇవి మందులతో చర్య జరిపి శరీరంపై దుష్ప్రభావాలు కలిగిస్తాయి. పిస్తాలను తినాలనుకుంటే ముందు జాగ్రత్తగా డాక్టర్‌ను సంప్రదించడం బెటర్. చాలా మందికి తినే ఆహారంపై సరైన అవగాహన ఉండటం లేదు. జంక్, స్పైసీ, ఫ్రైడ్, ప్యాక్డ్ ఫుడ్స్ అతిగా తింటున్నారు. దీంతో పొట్ట ఆరోగ్యం దెబ్బతిని జీర్ణ సమస్యలు తలెత్తున్నాయి. అయితే జీర్ణ సమస్యలతో బాధపడేవారు పిస్తా పప్పులు తినకూడదు. ఎందుకంటే ఇవి శరీరంలో వేడిని ఉత్పత్తి చేస్తాయి. ఫలితంగా అజీర్ణం, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల రిస్క్ పెరుగుతుంది. నట్స్, సీడ్స్ కొందరికి పడవు. వీటిని తినడం వల్ల అలర్జీ సమస్యలు వస్తాయి, జీర్ణం అవడం కూడా చాలా ఇబ్బందిగా మారుతుంది. ఈ పిస్తా శరీరానికి వేడిని కలిగిస్తూ దురద వంటి చర్మ సమస్యలకు కారణం అవుతుంది కాబట్టి కాస్త జీర్ణ సమస్యలు ఉన్న వారు దూరంగా ఉండటం బెటర్.. ఒకవేళ తినాలనుకుంటే ముందుగా వైద్యుడిని సంప్రదించడం మంచిది అని గుర్తు పెట్టుకోండి. పిల్లలు కూడా వీటికి దూరంగా ఉండటం బెటర్. కొందరు సరిగ్గా నమలకుండానే తింటారు. దీంతో మింగేటప్పుడు పిస్తా లేదా దాని ముక్క గొంతులో ఇరుక్కుపోతే చాలా ఇబ్బంది అవుతుంది. అంతేకాదు ఊపిరి తీసుకోవడం కష్టంగా ఉంటుంది. అందుకే చిన్నపిల్లలకు పిస్తాలు ఇవ్వకపోవడం మంచిది.

# అధిక బరువుతో బాధపడుతున్నారా?




అధిక బరువు ఉండటం ఎప్పుడు సమస్యనే. ఇలా బరువు ఉండటం ఎవరికి నచ్చదు కూడా. అందుకే బరువు తగ్గేందుకు చాలా మంది రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. ఇది పైకి తేలికగా కనిపించినప్పటికీ, చాలామందికి ఇది సాహసంలా కనిపిస్తుంది. కొందరు జిమ్, యోగా, డైట్, వర్కవుట్ వంటివి చేస్తూ సన్నగా మారడానికి ప్రయత్నిస్తుంటారు. మరికొందరు డైట్ పాటిస్తున్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా సరే ఓ రెండు కిలోలు మాత్రమే తగ్గుతారు. మరి మీ బరువు తగ్గాలి అంటే ఏం చేయాలో ఓ సారి చూడండి. ఊబకాయం ఉంటే మధుమేహం, అధిక రక్తపోటు , కొలెస్ట్రాల్ వంటి సమస్యలను మరింత పెంచుతాయి. కాబట్టి ఊబకాయంతో బాధపడేవారు వీలైనంత త్వరగా బరువు తగ్గడం మంచిది. అందుకే బరువు తగ్గడానికి ఆపిల్ సైడర్ వెనిగర్ ను తీసుకోవచ్చు. మరి దీన్ని ఎలా ఉపయోగించాలి? అనే వివరాలు తెలుసుకోవాలంటే ఈస్టోరీ ఫాలో అవండి. బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నప్పుడు మనం సైడ్ ఎఫెక్ట్స్‌కు గురికాకుండా ఉండటం కూడా చాలా ముఖ్యం. కాబట్టి సహజ మార్గాల ద్వారా బరువు తగ్గడమే చాలా మంచిది అని గుర్తు పెట్టుకోండి.

బరువు తగ్గడానికి మొదటి అడుగు తక్కువ కేలరీల ఆహారం తీసుకోవడం. కొన్ని శక్తివంతమైన పానీయాలు తాగడం వల్ల మీరు తేలికగా బరువు తగ్గవచ్చు. అటువంటి పానీయమే ఆపిల్ సైడర్ వెనిగర్. గోరువెచ్చని నీటిలో కలిపి తాగడం వల్ల వేగంగా బరువు తగ్గుతారు. ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో 2 క్యాప్ఫుల్స్ యాపిల్ సైడర్ వెనిగర్ బాగా కలిపి తీసుకోవాలి. భోజనానికి 15 నిమిషాల ముందు కూడా దీన్ని తీసుకోవచ్చు. ఎందుకంటే ఇది ఆహారం బాగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. కాబట్టి ఈ డ్రిరక్‌ను తరచుగా తీసుకోకూడదని గుర్తుంచుకోండి. బరువు తగ్గడానికి ఆపిల్ సైడర్ వెనిగర్ వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో కూడా తెలుసుకుందాం. బరువు తగ్గాలనుకునే వారు రోజూ యాపిల్ సైడర్ వెనిగర్ తాగడం వల్ల ప్రయోజనం ఉంటుంది. ఈ విధంగా మీరు కేలరీలను తగ్గించవచ్చు, కొవ్వును కరిగించవచ్చు మరియు వేగంగా బరువు తగ్గవచ్చు. ఈ అద్భుతమైన పానీయం అనేక విధాలుగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది అప్పుడప్పుడు ఆకలి బాధలను అరికడుతుంది. అనవసరమైన అనారోగ్యకరమైన ఆహారాన్ని నిరోధిస్తుంది. దీన్ని తాగడం వల్ల అదనపు కేలరీలు తీసుకోకుండా ఉంటాం.



# ప్రాసెస్ట్ ఫుడ్ తరచూ తింటున్నారా?


మనలో చాలా మంది ప్రాసెస్ట్ ఫుడ్ ను ఎక్కువగా తింటుంటారు. స్నాక్స్, చిప్స్, మ్యాగీ వంటి పదార్థాలు ఇష్టంగా లాగించేస్తుంటారు. అంతేకాదు చల్లగా ఉన్నాయంటూ కూల్ డ్రిరక్స్ ను కూడా ఎక్కువగా తాగేస్తుంటారు.అయితే ఈ విధంగా తినడం, తాగడంతో ప్రాణాల మీదకు తెచ్చుకున్నట్లే.. అదేంటి? అనుకుంటున్నారా? నిజమేనండి. ప్రాసెస్డ్ ఫుడ్ తినేవారి జీవిత కాలం తగ్గుతుందంట.ప్రస్తుత బిజీ కాలంలో ఏది అందుబాటులో ఉంటే దాన్నే తినేస్తున్నారు. టైం సరిగా లేకపోవడంతో టిఫిన్ మొదలుకుని భోజం వరకు చాలా వరకు ప్రాసెస్డ్ ఆహారం మీదే ఆధారపడి జీవిస్తున్నారని చెప్పకోవచ్చు. ఈ క్రమంలోనే ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్, వివిధ రకాల స్నాక్స్ ఇలా అందుబాటులో ఉన్న వాటితో సరిపెట్టుకుంటున్నారు. పట్టణాల్లో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి. ప్రాసెస్డ్ ఫుడ్ ను తీసుకోవడం వలన జీవిత కాలం తగ్గడంతో పాటు అకాల మరణం కూడా సంభవించే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఉప్పు, చక్కెర మరియు కొవ్వు అధికంగా ఉండే ఈ ఫుడ్ ను తరచూ తినడం వలన శరీరానికి తగిన పోషకాలు అందవని తాజా అధ్యయనాలలో వెల్లడైందని తెలియజేస్తున్నారు. ఈ కారణంగానే బీపీ, మధుమేహంతో పాటు గుండె సంబంధిత వ్యాధులు మరియు క్యాన్సర్ వంటి అనారోగ్య సమస్యలు పెరిగే అవకాశం ఉందని వెల్లడిరచారు. అంతేకాదు చిప్స్, బిస్కెట్ల వంటి అల్ట్రా ప్రాసెస్డ్ ఆహారం తినడం వలన శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని.. ఇది చివరికి ప్రాణాపాయానికి దారి తీస్తుందని నిపుణులు తెలిపారు. దాంతోపాటుగా గుండె జబ్బులు, మూత్ర పిండాల వ్యాధి వంటి పలు సమస్యల బారిన పడే ఛాన్స్ ఉంది. అదేవిధంగా మెటబాలిక్ సిండ్రోమ్, స్థూలకాయం, ముసలితనం వంటి అనేక రకాల అనారోగ్య సమస్యలు వస్తున్నాయని అధ్యయనాల్లో వెల్లడైంది. అందుకే రోజువారీ ఆహారంలో పది శాతం కన్నా ఎక్కువగా ఇటువంటి ఫుడ్ ను తీసుకోరాదని హెచ్చరిస్తున్నారు.

# మునగతో ఈ 5 వ్యాధులకు చెక్..



మలబద్ధకం, స్థూలకాయం, అనేక కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి శారీరక సమస్యలన్నింటికీ సహజసిద్ధమైన ఔషధం కూరగాయలో దాగి ఉంది. ఈ వెజిటేబుల్ తో ఎన్నో అనారోగ్య సమస్యల నుంచి విముక్తి పొందవచ్చట. మరి ఆ ఔషధం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఎన్నో ఔషధగుణాలు కలిగిన వెజిటేబుల్ మునక్కాయి. దీనిని డ్రమ్ స్టిక్ అని కూడా పిలుస్తారు. మునగ కాయ, దాని ఆకులు అద్భుతమైన గుణాలతో నిండి ఉన్నాయి. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం మలబద్ధకం, ఊబకాయం, కడుపు సమస్యలు, రక్తపోటు, మధుమేహం, అనేక ఇతర ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడంలో మునగను ఉపయోగించడం మంచిదంటున్నారు. ఇందులో అధిక మొత్తంలో ప్రోటీన్లు, కాల్షియం, విటమిన్లు ఉంటాయి. ఇందులో లభించే విటమిన్ సి పరిమాణం నారింజ కంటే ఎక్కువగా ఉందని, పాలలో కంటే కాల్షియం పరిమాణం ఎక్కువగా ఉందని అనేక పరిశోధనల్లో కూడా తెలిసింది. దాని ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. బరువు అదుపులో.. మొరింగలో ఫైబర్, ప్రోటీన్, ఎక్కువ పోషకాలు ఉంటాయి. అలాగే కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది బరువు నియంత్రణ చేసేందుకు సహాయపడుతుంది. మునగను బరువు తగ్గేందుకు సూప్ లేదా జ్యూస్ రూపంలో తీసుకుంటే మరింత మేలు జరుగుతుంది.మధుమేహానికి మునగ ఆకులు.. మునగ ఆకులు మధుమేహాన్ని నియంత్రించడంలో సహాయపడతాయి. ఎందుకంటే దాని ఆకులలో ఐసోథియోసైనేట్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని పెంచడానికి అనుమతించదు.క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది..యాంటీ క్యాన్సర్, యాంటీ ట్యూమర్ లక్షణాలు మునగలో ఉన్నాయి. దాని ఆకులలో అధిక మొత్తంలో పాలీఫెనాల్స్ యాంటీఆక్సిడెంట్లు కూడా కనిపిస్తాయి. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని నివారిస్తుంది. రక్తపోటు అదుపులో.. మొరింగలో ఉండే ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. ఇందులో ఉండే విటమిన్ సి, విటమిన్ ఎ, బీటా కెరోటిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు కూడా రక్తపోటు పెరగనివ్వదు. ఎముకలకు మునగ.. మునగకాయ తీసుకోవడం ఎముకలకు కూడా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇందులో మంచి మొత్తంలో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్ ఉంటాయి. ఎముక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఇవి సహాయపడతాయి.

## రాత్రిళ్లు పాదాలు చల్లగా మారుతున్నాయా?



రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే, గుండెపోటు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. కానీ కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే ఆ విషయాన్ని ముందుగానే పసిగట్టడం ఎలా? ఏయే లక్షణాలు కన్పిస్తాయి? వంటి విషయాలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ముఖ్యంగా పాదాలలో చెడు కొలెస్ట్రాల్ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగినట్లయితే పాదాలలోని ఈ కింది లక్షణాల ద్వారా చెప్పవచ్చు.రక్తంలో అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే ప్రారంభ లక్షణం.. కొంచెం నడిచినా లేదా కొంచెం ఎక్కువ పని చేసినా శ్వాస ఆడకపోవడం. అయితే, శ్వాస ఆడకపోవడానికి అనేక ఇతర కారణాలు ఉండవచ్చు. అందువల్ల, రక్త పరీక్ష లేకుండా కొలెస్ట్రాల్ పెరిగిందనే నిర్ధరణకు రాకూడదు. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే పాదాలలో చాలా సమస్యలు వస్తాయి. వీటి ద్వారా కొలెస్ట్రాల్ స్థాయి పెరిగిందో లేదో సులభంగా అర్థం చేసుకోవచ్చు. రక్తంలో కొలెస్ట్రాల్ పెరిగితే రాత్రిపూట పాదాలు చల్లగా మారుతాయి. శీతాకాలం, వేసవి, వర్షాకాలం అయినా.. అన్ని సీజన్లలో దాదాపు రాత్రిపూట పాదాలు చల్లగా ఉంటే జాగ్రత్తగా ఉండాలి. మీ రక్తంలో కొలెస్ట్రాల్ పెరిగిందని సంకేతం. అలాగే కాలి చీలమండల్లో ఆకస్మిక వాపు కనిపించినా విస్మరించవద్దు. ఇది అధిక కొలెస్ట్రాల్‌కు సంకేతాలు కావచ్చు. ఈ లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా రక్త పరీక్ష చేయించుకోవాలి. చాలా మందికి అరికాళ్లలో మంట వస్తుంది. సాధారణంగా శరీరంలో పిత్తం ఎక్కువగా ఉన్నప్పుడు ఇది జరుగుతుంది. అయితే రక్తంలో కొలెస్ట్రాల్ పెరుగుదల వల్ల కూడా ఇలా జరుగుతుంది. కాబట్టి దీనిని తేలిగ్గా తీసుకోకూడదు. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడం వల్ల కాళ్లలోని నరాలు దెబ్బతింటాయి. ఇది పాదాలలో నరాలు, పాదాల అరికాళ్ళు, కాలి వేళ్ళలో అస్థిరతకు దారితీస్తుంది. రక్తంలో కొలెస్ట్రాల్ పెరిగితే కనిపించే లక్షణాలలో ఇది ఒకటి.

## ప్రోటీన్ పౌడర్‌తో పరేషానే..!



ఈ రోజుల్లో యువత మార్కెట్లో దొరికే ప్రోటీన్ పౌడర్ తీసుకోవడం సర్వసాధారణమైంది. ముఖ్యంగా జిమ్‌కి వెళ్లే యువత ఎక్కువగా ప్రోటీన్లు తీసుకుంటున్నారు. కారణం జిమ్‌కి వెళ్లి, వర్కవుట్‌లపై చేసినప్పుడు, కండరాలను నిర్మించడానికి శరీరానికి ప్రోటీన్ ఇవ్వడం అవసరం. దీని కోసం, తరుచుగా ఈ సప్లిమెంట్లను ఆశ్రయిస్తారు. ఈ ప్రోటీన్ పౌడర్ వాడకం వల్ల అనారోగ్యానికి గురువుతారని నిపుణులు చెబుతున్నా కూడా వందలు ఖర్చుపెట్టి పౌడర్ కొంటున్నారు. మరోవైపు అథెట్లు సైతం సప్లీమెంట్స్ వాడవద్దని చెబుతున్నారు. అయితే, ప్రోటీన్ పౌడర్ సప్లిమెంట్లపై హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఐసీఎంఆర్) తాజాగా కీలక హెల్త్ అలర్ట్ ఇచ్చింది. సాధారణ ప్రజలకు, క్రీడాకారులకు ప్రోటీన్ సప్లిమెంట్ల వినియోగానికి వ్యతిరేకంగా సలహా ఇచ్చింది. ప్రోటీన్ సప్లిమెంట్లలో గుడ్లు, పాలు, పాల విరుగుడు, సోయాబీన్స్, బఠానీలు, బియ్యం వంటి వివిధ వనరుల నుంచి తయారు చేస్తారన్నారు. వాటితో పాటు చక్కెరలు, కృత్రిమ స్వీటెనర్లు, ఫ్లేవర్స్ కలిగి ఉంటాయని తెలిపింది. వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడానికి సిఫారసు చేయబడలేదని పేర్కొంది. పాలవిరుగుడు ప్రోటీన్, ఈ సప్లిమెంట్లలో ఒక సాధారణ పదార్థం, బ్రాంచ్‌చైన్ అమైనో ఆమ్లాలలో (బీసీఏఏఎస్) అధికంగా ఉంటుంది. ఇటీవల చేసిన అధ్యయనాల్లో అధిక బీసీఏఏలు నాన్‌కమ్యూనికేబుల్ వ్యాధుల (ఎన్‌సీడీఎస్) ప్రమాదాన్ని పెంచుతాయని తేలింది. అధిక స్థాయిలో ప్రోటీన్ తీసుకోవడం, ముఖ్యంగా సప్లిమెంట్ పౌడర్లు అనవసరం, హానికరం అని ఐసీఎంఆర్ నొక్కి చెప్పింది. ప్రోటీన్ తీసుకునే వారు సప్లిమెంట్లపై ఆధారపడకుండా, సమతుల్య ఆహారం ద్వారా వారి ప్రోటీన్ అవసరాలను తీర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించింది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# మహేష్ బాబు సినిమాను జేమ్స్ కామరూన్ ద్వారా అప్‌డేట్!

దర్శకధీరుడు రాజమౌళి - మహేష్ బాబు సినిమాను హాలీవుడ్ స్థాయిలో నిర్మించబోతున్నారు. ఈ సినిమాలో హీరోయిన్ గా ప్రియాంక చోప్రా నటిస్తోంది. ఈ సినిమా నవంబర్ 16న ఫస్ట్ గ్లింప్స్, టైటిల్ అప్‌డేట్ విడుదల కానుంది. హాలీవుడ్ ఈవెంట్‌లో జేమ్స్ కామరూన్ ద్వారానే ఆ అప్‌డేట్ రిలీజ్ అవుతుందని తాజాగా టాక్ వినిపిస్తోంది. ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్, మాధవన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మొత్తానికి హాలీవుడ్ ప్రమాణాలతో రూపొందిస్తున్న ఈ సినిమా భారత సినీ చరిత్రలోనే అతిపెద్ద ప్రాజెక్ట్‌గా నిలవనుంది. కాగా ఆ మధ్య విజయేంద్రప్రసాద్ ఈ సినిమా కథ గురించి ఓ ఇంటర్వ్యూలో చెబుతూ.. 'నేను, రాజమౌళి ఇద్దరం దక్షిణాఫ్రికా నవలా రచయిత విల్బర్ స్మిత్ కు పెద్ద అభిమానులం. అందుకే ఆయన పుస్తకాల ఆధారంగానే ఈ సినిమా స్క్రిప్ట్ ను రాశాను' అంటూ చెప్పుకొచ్చారు. కాబట్టి రాజమౌళి - మహేష్ సినిమా ఒక అడ్వెంచర్ థ్రిల్లర్ గా ఉండబోతుంది. ఈ చిత్రానికి కీరవాణి సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. విజయేంద్రప్రసాద్ కథ, దేవా కట్టా సంభాషణలు అందిస్తున్నారు.




# 'స్పిరిట్' కోసం ప్రభాస్ కొత్త గెటప్ ?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్టార్ లైనప్ లో భారీ అంచనాలు ఉన్న సినిమా 'స్పిరిట్'. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా ఓ పవర్ ఫుల్ కాప్ స్టోరీగా రాబోతుంది. ఐతే, సినిమా పై రోజుకొక రూమర్ వినిపిస్తోంది. ఐతే, తాజాగా ఈ సినిమాకి సంబంధించి మరో క్రేజీ న్యూస్ వినిపిస్తోంది. ఈ సినిమాలోని ఓ స్పెషల్ యాక్షన్ సీక్వెన్స్ కోసం ప్రభాస్ కొత్త గెటప్ ట్రై చేస్తాడని తెలుస్తోంది. ఈ సీక్వెన్స్ లో ప్రభాస్ గెటప్ అండ్ సెటప్ చాలా థ్రిల్లింగ్ గా ఉంటుందని తెలుస్తోంది.

పైగా ఈ సీక్వెన్స్ ఈ సినిమా మొత్తానికే మెయిన్ హైలెట్ గా నిలిచిపోతుందట. ఇక ఈ మూవీలో త్రిప్తి దిమ్రిని తీసుకున్న విషయం తెలిసిందే. కాగా మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్ తో సందీప్ రెడ్డితో మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా పూర్తి చేశాడు. ఈ చిత్రాన్ని టిసిరీస్ మరియు భద్రకాళి పిక్చర్స్ భారీ స్థాయిలో నిర్మించనున్నాయి. అన్నట్టు 'స్పిరిట్' మెయిన్ కథాంశమే చాలా కొత్తగా ఉంటుందని.. సందీప్ రెడ్డి వంగా నుంచి మరో వినూత్న సినిమా రాబోతుందని తెలుస్తోంది.

# గుర్తింపు గమ్యం కాదు... ప్రయాణమే ముఖ్యం-సమంత



మనం బలహీనంగా కనిపించిన ప్రతీసారి ట్రోల్స్ చేస్తూనే ఉంటారని అంటోంది అందాల తార సమంత. వైవిధ్యమైన కథలతో తెరపై సందడి చేస్తూ.. సస్పెన్స్ థ్రిల్లర్ సిరీస్‌లతో ఓటీటీ వేదికగా కూడా సత్తా చాటుతోందీ భామ. అవకాశం వచ్చినప్పుడల్లా వ్యక్తిగతం, ఆరోగ్యానికి సంబంధించిన పలు విషయాల్ని పంచుకుంటూ సామాజిక మాధ్యమాల వేదికగా చురుకుగా ఉంటుంది. తాజాగా జరిగిన 'ఎన్డీటీవీ ప్రపంచ సదస్సు 2025' కార్యక్రమంలో పాల్గొన్న సమంత.. ప్రజల దృష్టిలో ఉండటం వల్ల ఎదురయ్యే సవాళ్లు, వ్యక్తిగత పోరాటాల గురించి కొన్ని ఆసక్తికర సంగతుల్ని పంచుకుంది.

"ఇప్పటి వరకు నా ప్రయాణంలో ఏ చిన్న విషయాన్ని మీరు గమనించినా.. అన్ని ప్రజల సమక్షంలో బహిరంగంగానే జరిగాయి. అది విడిపోవడం, అనారోగ్యం.. ఇలా నేను ఎదుర్కొన్న అన్ని విషయాల గురించి అందరికీ తెలుసు. ఆ సమయంలో నాపై ఎన్నో విమర్శలు వచ్చాయి. అయినప్పటికీ నేను నా నిజమైన జీవితాన్ని పంచుకోవడానికి వెనకాడలేదు. నేనేమి పరిపూర్ణురాలిని కాదు.. నేను తప్పులు చేయవచ్చు.. నేనూ తడబడవచ్చు. కానీ ప్రస్తుతం మెరుగ్గా ఉండటానికి ప్రయత్నిస్తున్నా. జీవితంలో ప్రతీది చక్కదిద్దుకున్నట్లుగా, పరిపూర్ణంగా ఉన్నట్లుగా బిల్డప్ ఇవ్వడం నాకు నచ్చదు. గుర్తింపు అనేది ఒక అంతిమ గమ్యస్థానం కాదు.. అది నిరంతరం కొనసాగే ప్రక్రియ".

"ఆశయాలు ఎన్ని ఉన్నా.. దానికి మంచి ఉద్దేశం, బాధ్యత ఉండాలి. నేను కూడా ఎన్నో ఆశయాలతో ఉన్నా. నేటి యువతకు చెప్పాలనుకున్నది ఒక్కటే. తమ మెంటార్స్‌ను జాగ్రత్తగా ఎంచుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే అది వారి జీవితాన్ని మార్చేసే నిర్ణయం. సెలెబ్రిటీలు, ఉన్నత స్థానాల్లో ఉన్నవారు కూడా సోషల్ మీడియాలో బాధ్యతాయుతంగా వ్యవహరించడం చాలా ముఖ్యం".

"ఊ అంటావా' పాటకు దేశవ్యాప్తంగా ఉన్న అభిమానులు ఆశ్చర్యపోయారు. ఇందులో నా డ్యాన్స్‌కు మంచి ప్రశంసలు వచ్చాయి. ఒక నటిగా నాకు నేను సవాల్ విసురుకునేందుకే ఈ గీతాన్ని ఎంచుకున్నా. ఛాలెంజింగ్‌గా తీసుకొని నేను చేయగలనో లేదో చూడాలని అనుకున్నా. నన్ను ఎప్పుడూ బోల్డ్ పాత్రల్లో ఊహించుకోలేదు. ఎవరూ కూడా నాకు అలాంటి పాత్రలు ఇవ్వరని తెలుసు. అందుకే ముందడుగేసి ప్రయత్నించి చూశా".

"నేనొక సాధారణమైన కుటుంబం నుంచి వచ్చాను. నా దగ్గర ఏమీ లేదు. నా కుటుంబం భోజనం చేయడానికి కూడా ఇబ్బంది పడింది. నా మొదటి సినిమా తర్వాత అంతా మారిపోయింది. రాత్రికి రాత్రే స్టార్ అయ్యాను. పేరు, కీర్తి, సంపద, చప్పట్లు అన్నీ వచ్చాయి. నిజం చెప్పాలంటే ఆ సమయంలో వాటన్నింటినీ ఎలా ఎదుర్కోవాలో అర్థం కాలేదు. అవి నాకు ఓ లక్ష్యాన్ని గుర్తు చేశాయి. ఆ దిశగానే అడుగులు వేశాను. నిజాయతీ అనేది మన పెంపకం మీద ఆధారపడుతుంది. దానికి దూరమైతే మనలో అస్థిరత వస్తుంది".



# అలాంటి రోల్‌లో మళ్లీ నటించను: విశాల్

తన కెరీర్‌లో సవాలు విసిరిన పాత్ర 'అవన్ ఇవన్' (తెలుగు టైటిల్ వాడు వీడు) అని, ఎన్ని రూ.కోట్లు ఆఫర్ చేసినా అలాంటి పాత్రలో మళ్లీ నటించే ప్రసక్తే లేదని విశాల్ అన్నారు. ఆ రోల్ కోసం శారీరకంగా, మానసికంగా ఎంతో శ్రమపడ్డానని తెలిపారు. బాలా తెరకెక్కించిన ఈ సినిమాలో ఆర్య మరో హీరో. 2011లో విడుదలైంది. 'యువర్స్ ఫ్రాంక్లీ విశాల్' పాడ్‌కాస్ట్‌లో విశాల్ మాట్లాడారు. పలు సినిమా విశేషాలు పంచుకున్న ఆయన.. అవార్డులపై నమ్మకం లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. "జాతీయ పురస్కారాలు సహా నేను అవార్డులను నమ్మను. జ్యూరీగా ఉండే ఏడెనిమిది మంది బెస్ట్ యాక్టర్, బెస్ట్ మూవీని ఎలా డిసైడ్ చేస్తారు? ఓ సర్వే నిర్వహించి ప్రేక్షకుల అభిప్రాయాలు సేకరించాలి. అలా చేయడం ముఖ్యం. నాకు అవార్డు రాలేదనే ఉద్దేశంతో ఇదంతా చెప్పడం లేదు. ఒకవేళ నాకు ఏదైనా అవార్డు వచ్చినా దాన్ని డస్ట్‌బిన్‌లో వేస్తా. అది బంగారంతో తయారు చేయించిందైతే.. దాన్ని అమ్మేసి, వచ్చిన డబ్బును ఛారిటీకి విరాళం ఇస్తా" అని పేర్కొన్నారు. సినిమాల్లో ఎంత కష్టమైన స్టంట్స్ అయినా చేస్తానని, డూప్‌తో చేయించడం తనకు ఇష్టం ఉండదని తెలిపారు. యాక్షన్ చిత్రీకరించే క్రమంలో గాయాలు కాగా ఇప్పటి వరకూ తనకు 119 కుట్లు పడ్డాయని తెలిపారు. ఈ పాడ్‌కాస్ట్ ప్రోమో శనివారం ఉదయం యూట్యూబ్‌లో విడుదల కాగా.. ప్రస్తుతం ఫుల్ ఎపిసోడ్ స్ట్రీమింగ్ అవుతోంది. 'మకుటం' (Makutam), 'తుప్పరివాలన్ 2' చిత్రాలతో బిజీగా ఉన్న విశాల్.. సుందర్ సి. దర్శకత్వంలో త్వరలోనే ఓ సినిమా చేయనున్నారని సమాచారం.




# 'లోక' ఓటిటి ఎంట్రీకి రెండు డేట్స్?

ఈ ఏడాది మలయాళ సినిమా నుంచి వచ్చిన పలు సాలిడ్ హిట్ చిత్రాల్లో యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్ లీడ్ రోల్ లో దర్శకుడు డామినిక్ అరుణ్ తెరకెక్కించిన సాలిడ్ చిత్రమే "లోక చాప్టర్ 1". ఒక సరికొత్త సూపర్ హీరోగా చేసిన ఈ చిత్రం ఇండియన్ సినిమా దగ్గర మరో రేర్ సూపర్ హీరో సినిమాగా నిలిచింది. అయితే ఈ సినిమా ఓటిటి రిలీజ్ మంచి సస్పెన్స్ గా మారింది అని చెప్పాలి. కొన్ని రోజులు కితమే జియో హాట్ స్టార్ వారు ఈ సినిమా అతి త్వరలోనే పాన్ ఇండియా భాషల్లో తీసుకొస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. కానీ డేట్ ఎప్పుడు అనేది ఇప్పటికీ సస్పెన్స్ గానే ఉంచారు. అయితే దీనికి రెండు డేట్స్ ఇప్పుడు వినిపిస్తున్నాయి. దీని ప్రకారం ఈ అక్టోబర్ 23 లేదా 31 నుంచి సినిమా స్ట్రీమింగ్ కి వచ్చే ఛాన్స్ ఉన్నట్టుగా వినిపిస్తుంది. మరి దీనిపై అధికారిక క్లారిటీ ఇంకా రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందించగా దుల్కర్ సల్మాన్ నిర్మాణం వహించారు.



# 'ఎల్లమ్మ'లో దేవి ఓకే.. మరి ఆమె..?

టాలీవుడ్‌లో గతకొంత కాలంగా చర్చించబడుతున్న సినిమా 'ఎల్లమ్మ'. బలగం చిత్రం బ్లాక్‌బస్టర్ తర్వాత వేణు యెల్దండి డైరెక్ట్ చేయబోతున్న ఈ సినిమాను స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ప్రొడ్యూస్ చేయనున్నారు. ఇక ఈ సినిమా గురించి ఎప్పుడు ఎలాంటి వార్త వచ్చినా అభిమానులు ఫాలో అవుతున్నారు. అయితే, పలు పరిణామాల తర్వాత ఈ సినిమా హీరోగా దేవి శ్రీ ప్రసాద్ ఎంపిక య్యాడని తెలుస్తోంది. రీసెంట్‌గా నితిన్ ఈ సినిమాకు ఓకే చెప్పాడని.. అయితే కొన్ని కారణాల వల్ల ఆయన ఈ సినిమా నుంచి తప్పుకున్నాడు. దీంతో ఈ అవకాశం దేవి శ్రీ ప్రసాద్ వద్దకు చేరినట్లు తెలుస్తోంది. అయితే, ఇప్పుడు అసలు సమస్య వచ్చి పడినట్లు చిత్ర వర్గాల టాక్. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించేందుకు లాస్ట్‌గా కీర్తి సురేష్ ఓకే చెప్పినట్లు వార్తలు వచ్చాయి. అయితే, నితిన్‌తో ఆమె గతంలో సినిమా చేసిందనే కారణంతో ఈ ప్రాజెక్ట్‌కి ఓకే చెప్పి ఉంటుందని.. మరి ఇప్పుడు నితిన్ స్థానంలో దేవిశ్రీ ప్రసాద్ రావడంతో కీర్తి సురేష్ ఈ సినిమాలో కంటిన్యూ అవుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in